



ఓం శ్రీకృష్ణ పరబ్రహ్మణే నమః

# శ్రీ భగవాన్ గీత

## పదమూడవ అధ్యాయము

## క్షేత్ర క్షేత్రజ్ఞ విభాగ యోగము ..!

**ఓం ప్రకృతిం పురుషం చైవ**
**క్షేత్రం క్షేత్రజ్ఞ మేవ చ ।**
**ఏతద్వేదితు మిచ్ఛామి**
**జ్ఞానం జ్ఞేయం చ కేశవ! ॥**

**1 (490)**

ఓ కృష్ణా! ప్రకృతి, పురుషులు అంటే ఏమిటి? క్షేత్రము, క్షేత్రజ్ఞుడు అంటే ఏమిటి? జ్ఞానము, జ్ఞేయము అంటే ఏమిటి? కృష్ణా వీటిని నేను తెలుసుకోవాలని వుంది.

**ఓం ఇదం శరీరం కౌన్తేయ!**
**క్షేత్రమిత్యభిధీయతే ।**
**ఏతద్యో వేత్తి తం ప్రాహు:**
**క్షేత్రజ్ఞ ఇతి తద్విద: ॥ 2 (491)**

శ్రీ భగవానుడు చెప్పెను. ఓ కౌంతేయ!:–ఈ శరీరమే క్షేత్రం అనబడును. దీనిని తెలుసుకొనేవాడు క్షేత్రజ్ఞుడని క్షేత్ర క్షేత్రజ్ఞులను తెలిసిన వారు చెప్పుదురు.

**ఓం క్షేత్రజ్ఞం చాపి మాం విద్ధి**
**సర్వక్షేత్రేషు భారత! ।**
**క్షేత్రక్షేత్రజ్ఞయోర్జ్ఞానం**







**యత్తద్జ్ఞానం మతం మమ ॥ 3 (492)**

ఓ భారత! క్షేత్రములన్నింటిలో నన్ను క్షేత్రజ్ఞుడిగా తెలుసు కొనుము. జ్ఞానమంటేనే క్షేత్ర క్షేత్రజ్ఞులకు సంబంధించిన జ్ఞానమని నా అభిప్రాయము.

**ఓం తత్క్షేత్రం యచ్చ యాదృక్చ**
**యద్వికారి యతశ్చ యత్ ।**
**స చ యో యత్ప్రభావశ్చ**
**తత్సమాసేన మే శృణు ॥ 4 (493)**

ఓ అర్జునా! క్షేత్రమేదియో ఆ క్షేత్రము ఎలాంటిదో ఎలా మారుతుందో ఎక్కడి నుండి వచ్చిందో చెబుతాను. అలాగే క్షేత్రజ్ఞుడు ఎవరో అతడి ప్రభావము ఏమిటో ఆవిషయము

లన్నింటిని సంక్షిప్తంగా చెబుతాను విను.

**ఓం ఋషిభిర్బహుధా గీతం**
**ఛన్దోభిర్వివిధైః పృథక్ ।**
**బ్రహ్మసూత్రపదైశ్చైవ**
**హేతుమద్భిర్వినిశ్చితైః ॥**

**5 (494)**

ఓ అర్జునా! ఈ విషయాలన్ని ఋషులు అనేక విధాలుగా వేదముల ద్వారా వేరువేరుగా చెప్పాయి. మరియు హేతు బద్ధంగాకూడి శాస్త్రోక్తంగా బ్రహ్మ సూత్రాల వాక్యముల ద్వారా కూడా బహువిధాల చెప్పబడిఉన్నది.

**ఓం మహాభూతాన్యహఙ్కారో**
**బుద్ధిరవ్యక్తమేవ చ ।**





ఇన్ద్రియాణి దశైకం చ
పఞ్చ చేన్ద్రియగోచరాః ॥
6 (495)

ఓం ఇచ్ఛాద్వేషస్సుఖం దుఃఖం
సంఘాతశ్చేతనా ధృతిః ।
ఏతత్క్షేత్రం సమాసేన
సవికార ముదాహృతమ్ ॥
7 (496)

ఓ అర్జునా! పంచమహాభూతాలు, అహంకారము, బుద్ధి, మూల ప్రకృతి. 11 ఇంద్రియాలు (దశేంద్రియములు, మనస్సు) పంచేద్రియాలు(శబ్దస్పర్శాదులు కోరిక, ద్వేషం, సుఖం దుఖం) ఇవన్నియు దేహేంద్రియాదుల సముదాయ

మే. తెలివి స్మృతి ధైర్యం అను వీని సముదాయమై వికార సహిత మైనట్టిదే క్షేత్రమని సంక్షిప్తంగా చెప్పబడినది.

**ఓం అమానిత్వ మదంభిత్వం**
**అహింసా క్షాన్తి రార్జవమ్ ।**
**ఆచార్యోపాసనం శౌచం**
**స్థైర్య మాత్మవినిగ్రహః ॥**

**8 (497)**

ఓ అర్జునా! అమానిత్వం(తనను తాను పొగుడోకోకుండుట) అంధంబిత్వం (దంబం లేకుండుట) అహింస (పరప్రాణులను బాధింపకుండా ఉండుట) శాంతి (ఓర్పు) ఆర్జవము (ఋజుత్వ ము)ఆచార్యోపాసనం,శౌచం, స్థైర్యం, ఆత్మవినిగ్రహం ఇదంతా జ్ఞానమే.







**ఓం ఇన్ద్రియార్థేషు వైరాగ్యం**
**అనహంకార ఏవ చ ।**
**జన్మమృత్యుజరావ్యాధి**
**దుఃఖదోషానుదర్శనమ్ ॥**

**9 (498)**

ఓ అర్జునా! ఇంద్రియ విషయముల యందు వైరాగ్యం అహంకారం లేకపోవడం జన్మ మృత్యువు ముసలితనం వ్యాదుల లోని దుఃఖాన్ని దర్శించడం ఇవి కూడా జ్ఞాన సాధనాలు.

**ఓం అసక్తి రనభిష్వఙ్గః**
**పుత్రదారగృహాదిషు ।**







**ఓం నిత్యం చ సమచిత్తత్వం**
**ఇష్టానిష్టోపపత్తిసు ॥ 10 (499)**

ఓ అర్జునా! ఆసక్తి పుత్ర, కలత్ర గృహాదుల యందు అత్యా శక్తి లేకపోవడం .ఇష్టమైనది లభించినా అనిష్టమైనది లభి ంచినా సదా సమచిత్తముతో మెలగడం ఇదంతా కూడా జ్ఞానమే.

**ఓం మయి చానన్యయోగేన**
**భక్తి రవ్యభిచారిణీ ।**
**వివిక్తదేశ సేవిత్వం**
**అరతి ర్జనసంసది ॥ 11 (500)**

ఓ అర్జునా! అన్యభావన లేని భక్తి, ఏకాంతజీవనం, జన సంఘము లేకపోవడం ఇది కూడా జ్ఞానమే.







**ఓం అధ్యాత్మ జ్ఞాననిత్యత్వం**
**తత్త్వజ్ఞానార్థ దర్శనమ్ ।**
**ఏత జ్ఞానమితి ప్రోక్తం**
**అజ్ఞానం యదతోఽన్యథా ॥**

**12 (501)**

ఓ అర్జునా! అధ్యాత్మ జ్ఞాన నిత్యత్వము తత్వజ్ఞానార్ధ దర్శనము దీనినే జ్ఞానం అంటారు. దీనికి అన్యంగా ఏది ఉన్నా అదంతా కూడా అజ్ఞానమే.

**ఓం జ్ఞేయం యత్తత్ప్రవక్ష్యామి**
**యద్జ్ఞాత్వాఽమృతమశ్నుతే ।**
**అనాదిమత్పరం బ్రహ్మ**







**న సత్తన్నాసదుచ్యతే ॥**

**13 (502)**

ఓ అర్జునా! (జ్ఞేయముగూర్చి) ఏది తెలియదగిన పరబ్రహ్మ స్వరూపము, దేనిని తెలుసుకొనిన మనుజుడు అమృత స్వరూపమగు మోక్షమును పొందుచున్నాడో దానిని బాగు గా చెబుతాను విను.అది అనాది పరబ్రహ్మ స్వరూపము. అది సత్ అని గాని అసత్ అని గాని కాదని చెప్పబడదు.

**ఓం సర్వత: పాణిపాదంతత్**
**సర్వతోఽక్షిశిరోముఖమ్ ।**
**సర్వత: శ్రుతిమల్లోకే**
**సర్వమావృత్య తిష్ఠతి ॥**

**14 (503)**





ఓ అర్జునా!:-అది ఆ పరబ్రహ్మము అంతటా చేతులు, పాదాలు, నేత్రాలు, తలలు, ముఖాలు, చెవులు అన్ని చోట్ల ఉన్నాయి. సర్వత్రా తానే వ్యాపించి (ఆవరించి) ఉన్నాడు.

**ఓం సర్వేన్ద్రియ గుణాభాసం**
**సర్వేన్ద్రియ వివర్జితమ్ ।**
**అసక్తం సర్వభృచ్చైవ**
**నిర్గుణం గుణభోక్తృ చ ॥**

**15 (504)**

ఓ అర్జునా! క్షేత్రజ్ఞుడు సర్వ ఇంద్రియములను గుణములను ప్రకాశింపచేయుచున్నాడు. సర్వేంద్రియ వివర్జితుడు కూడా అసక్తుడు. సర్వభర్త, నిర్గుణుడు, గుణభోక్త కూడా.

**ఓం బహి రన్తశ్చ భూతానాం**

**అచరం చరమేవ చ ।**
**సూక్ష్మత్వాత్తదవిజ్ఞేయం**
**దూరస్థం చాన్తికే చ తత్ ॥**
**16 (505)**

ఓ అర్జునా! అది ప్రాణుల వెలుపల ఉన్నది. లోపల ఉన్నది అది కదలదు కాని కదులుతుంది కూడా మరియు సూక్ష్మం కనుక దానిని తెలుసుకోవడం సఖ్యం కాదు. అది దూరంగా ఉంటుంది. మరియు దగ్గరగాను ఉంటుంది.

**ఓం అవిభక్తం చ భూతేషు**
**విభక్తమివ చ స్థితమ్ ।**
**భూతభర్తృ చ తద్ జ్ఞేయం**
**గ్రసిష్ణు ప్రభవిష్ణు చ ॥17 (506)**

ఓ అర్జునా! అది విభజించటానికి వీలు లేనిదైనా విభజించే టట్లుగా(అవిభక్తమైన విభక్తంగా) ఉంటుంది. ప్రాణులను భరించేది, హరించేది తిరిగి పుట్టించేది కూడా అదే.

**ఓం జ్యోతిషామపి తజ్జ్యోతి:**
**తమస: పరముచ్యతే ।**
**జ్ఞానం జ్ఞేయం జ్ఞానగమ్యం**
**హృది సర్వస్య విష్ఠితమ్ ॥**

**18 (507)**

ఓ అర్జునా!:- అది వెలుగులకు వెలుగు. అందకారానికి అతీతము. అది జ్ఞానం. జ్ఞేయము జ్ఞానగమ్యము కూడా అదే. సర్వుల హృదయాలలో దివ్యంగా ప్రకాశిస్తూ వుంది.

**ఓం ఇతి క్షేత్రం తథా జ్ఞానం**







జ్ఞేయం చోక్తం సమాసత: ।
మద్భక్త ఏతద్విజ్ఞాయ
మద్భావాయోపపద్యతే ॥ **19 (508)**

ఓ అర్జునా!:– క్షేత్రము జ్ఞానము, జ్ఞేయము వీటిని గూర్చి నీకు సంక్షిప్తంగా చెప్పాను. దీనిని చక్కగా తెలుసుకొన్న (గ్రహించిన) నా భక్తుడు నన్ను పొందుచున్నాడు.

ఓం ప్రకృతిం పురుషం చైవ
విద్ధ్యనాదీ ఉభావపి ।
వికారాంశ్చ గుణాంశ్చైవ
విద్ధి ప్రకృతి సంభవాన్ ॥
**20 (509)**







ఓ అర్జునా!:- ప్రకృతి పురుషుడు, ఇద్దరు ఆదిలేని వారు ఇక గుణాలు వికారాలు అంటావా? అవి ప్రకృతికి(సత్వర జోతమోగుణములు) సంబంధించినవి.

**ఓం కార్యకారణకర్తృత్వే**
**హేతు: ప్రకృతిరుచ్యతే ।**
**పురుష: స్సుఖదు:ఖానాం**
**భోక్తృత్వే హేతు రుచ్యతే ॥**
**21 (510)**

ఓ అర్జునా! కార్యకారణాలు పుట్టుటకు ప్రకృతి కారణం, సుఖ దుఃఖాలను అనుభవించటానికి పురుషుడు హేతువు అని చెప్పబడుచున్నది.

**ఓం పురుష: ప్రకృతిస్థో హి**

**భుఙ్క్తే ప్రకృతిజాన్గుణాన్ ।**
**కారణం గుణసంగోఽస్య**
**సదసద్యోనిజన్మసు ॥ 22 (511)**

ఓ అర్జునా! ప్రకృతి యందు ఉన్న పురుషుడు(జీవుడు) ప్రకృతి వలన పుట్టిన సుఖ దుఃఖాది గుణములను అనుభవించుచున్నాడు. ఆ గుణములతో కూడికయే ఈ జీవునకు ఉత్తమ నికృష్ట జన్మములు పొందుట యందు హేతువై ఉన్నది.

**ఓం ఉపద్రష్టాఽనుమన్తా చ**
**భర్తా భోక్తా మహేశ్వరః ।**
**పరమాత్మేతి చాప్యుక్తో**

**దేహే ఽస్మిన్పురుషః పరః ॥**

**23 (512)**

ఓ అర్జునా! ఈ శరీరమందు ఉన్నప్పటికి శరీరము కంటే వేరుఅయిన వారు సాక్షి భూతుడు, అనుమ తించు వారు ధరించువారు అనుభవించు వారు పరమేశ్వరుడు, గొప్ప ప్రభువు నియామకుడు పరమాత్మ అని చెప్ప బడుచున్నది.

**ఓం య ఏవం వేత్తి పురుషం**
**ప్రకృతిం చ గుణైస్సహ ।**
**సర్వథా వర్తమానో ఽపి**
**న స భూయో ఽభిజాయతే ॥**

**24 (513)**







ఓ అర్జునా!:- ఎవడీ ప్రకారముగా పురుషుని ఆత్మను గుణములతో కూడి ప్రకృతిని తెలుసుకొనుచున్నాడో అతడు ఏవిధముగా ఉన్నప్పటికిని మరల పునర్జన్మను (జన్మింపడు) పొందడు.

**ఓం ధ్యానేనాత్మని పశ్యన్తి**
**కేచిదాత్మాన మాత్మనా ।**
**అన్యే సాంఖ్యేన యోగేన**
**కర్మయోగేన చాపరే ॥**

**25 (514)**

ఓ అర్జునా!:- కొందరు శుద్ధమనస్సుచే ధ్యాన యోగము ద్వారా తమ యందుచూచుచున్నారు,సాక్షాత్కారించుకొనుచున్నారు. అలాగే మరికొందరు సాంఖ్య (జ్ఞాన) యోగము

చేతను, మరికొందరు కర్మయోగం చేతను ఆత్మను చూచు చున్నారు.

**ఓం అన్యే త్వేవమజానన్తః**
**శ్రుత్వా ఽన్యేభ్య ఉపాసతే ।**
**తే ఽపి చాతితర న్త్యేవ**
**మృత్యుం శ్రుతిపరాయణాః ॥**

**26 (515)**

ఓ అర్జునా! మరికొందరైతే ఈ ప్రకారముగా ధ్యాన, సాంఖ్య, కర్మ యోగముల వలన తెలుసుకోలేక ఇతరుల వలన ఆపర మాత్మను గూర్చి వినుచు ఉపాసించుచన్నారు (అనుష్ఠించు చున్నారు) శ్రవణాసక్తులు అయినవారు కావడం చేత మృ త్యు సంసార రూపమును తప్పకుండా వీరు దాటుచున్నారు.

**ఓం యావత్సఞ్జాయతే కిఞ్చిత్**
**సత్త్వం స్థావరజఙ్గమమ్ ।**
**క్షేత్రక్షేత్రజ్ఞసంయోగాత్**
**తద్విద్ధి భరతర్షభ! ॥ 27 (516)**

ఓ అర్జునా! ఈ ప్రపంచమున స్థావర జంగమాత్మకమైన వస్తువు ఏది పుట్టుచున్నదో అది అంతా కూడా క్షేత్రక్షేత్రజ్ఞుల కలయిక(కూడిక) వలననే పుట్టుచున్నదని తెలుసుకో.

**ఓం సమం సర్వేషు భూతేషు**
**తిష్ఠన్తం పరమేశ్వరమ్ ।**
**వినశ్యత్స్వవినశ్యన్తం**







**యః పశ్యతి స పశ్యతి ॥**

**28 (517)**

ఓ అర్జునా! సమస్త ప్రాణులలో సమముగా ఉన్న పరమాత్మను ఆయా ప్రాణుల శరీరములు నశించననూ నశింపనివానిగా ఎవ్వరు చూచుచున్నారో (తెలుసుకొనుచున్నారో) వాడే నిజముగా చూచుచున్నాడు.

**ఓం సమం పశ్యన్ హి సర్వత్ర**
**సమవస్థితమీశ్వరమ్ ।**
**న హినస్త్యాత్మనాఽఽత్మానం**
**తతో యాతి పరాం గతిమ్ ॥**

**29 (518)**







ఓ అర్జునా!:- సమస్త ప్రాణుల యందును వెలయుచున్న పరమేశ్వరుడిని సమముగా వ్యాపించి ఉన్నట్లు చూచుచున్న మనుజుడు తన ఆత్మను తాను బాధించుకొనడు (హింసించుకోడు) అందువలన అతడు ఉత్తమ గతిని పొందుచున్నాడు.

**ఓం ప్రకృత్యైవ చ కర్మాణి**
**క్రియమాణాని సర్వశ: ।**
**య: పశ్యతి తథాఽఽత్మానం**
**అకర్తారం స పశ్యతి ॥**

**30 (519)**

ఓ అర్జునా! సమస్త కర్మలను ప్రకృతే చేస్తూ ఉంది. ఆత్మ కర్తకాదు. ఇలా చూచువాడే సత్యాన్ని నిజముగా చూచుచున్న వాడగును.





ఓం యదా భూత పృథగ్భావం
ఏకస్థ మనుపశ్యతి ।
తత ఏవ చ విస్తారం
బ్రహ్మ సంపద్యతే తదా ॥
31 (520)

ఓ అర్జునా!:- వేర్వేరుగా సమస్త భూతములు ఒకే ఆత్మ యందు ఉన్న దానిగాను మరియు దాని వల్లనే విస్తరించు చున్నవి గాను చూచుచున్నాడో అప్పుడు మనుజుడు పర బ్రహ్మమును పొందుచున్నాడు లేదా బ్రహ్మముగానే అగు చున్నాడు.

ఓం అనాదిత్వాన్నిర్గుణత్వాత్
పరమాత్మా ఽ_యమవ్యయః ।







**ఓం శరీరస్థోఽపి కౌన్తేయ!**
**న కరోతి న లిప్యతే ॥**

**32 (521)**

ఓ అర్జునా !:- ఆదిలేనివాడు అగుటచేత త్రిగుణముల రహితుడైన వలన ఈ పరమాత్మ శరీరమందు ఉన్నప్పటికీ ఏమి చేయక దేనిచేతను అంటబడక ఉన్నాడు.

**ఓం యథా సర్వగతం సౌక్ష్మ్యాత్**
**ఆకాశం నోపలిప్యతే ।**
**సర్వత్రావస్థితో దేహే**
**తథాఽఽత్మా నోపలిప్యతే ॥**

**33 (522)**







ఓ అర్జునా!:- అంతటా వ్యాపించి ఉన్నప్పటికీ ఆకాశము సూక్ష్మమగుట వలన ఏ ప్రకారముగా ధూళిమున్నగు వాని చే అంటబడకుండా ఉన్నదో ఆ ప్రకారమే శరీరమంతటను సర్వజీవుల యందును వెలియుచున్న పరమాత్మ కూడా శరీరగుణ దోషములచే అంటబడక ఉన్నాడు.

**ఓం యథా ప్రకాశయత్యేక:**
**కృత్స్నం లోకమిమం రవి: ।**
**క్షేత్రం క్షేత్రీ తథా కృత్స్నం**
**ప్రకాశయతి భారత! ॥**

**34 (523)**

ఓ అర్జునా!:- సూర్యుడు ఒక్కడే ఈ సమస్త లోకమును ఏ విధంగా ప్రకాశింప చేయుచున్నాడో అదే విదంగా క్షేత్రజ్ఞుడై

న పరమాత్మ సర్వక్షేత్రములను ప్రకాశింపచేయుచున్నాడు.

**ఓం క్షేత్రక్షేత్రజ్ఞయో రేవం**
**అన్తరం జ్ఞానచక్షుషా ।**
**భూతప్రకృతిమోక్షం చ**
**యే విదుర్యాన్తి తే పరమ్ ॥**

**35 (524)**

ఓ అర్జునా!:- జ్ఞానదృష్టి చేత ఈ విధంగా ఎవ్వరు క్షేత్ర క్షేత్రజ్ఞుల యొక్క బేధమును, భూతములకు సంబంధించి నవియగు కారణమైన ప్రకృతి నుండి విముక్తిని కలుగచేయు ఉపాయమును తెలుసుకొందురో వారు పరమాత్మ పదము ను మోక్షమును పొందుదురు.







ఓం ఇతి శ్రీ భగవాన్ గీతాసు ఉపనిషత్సు బ్రహ్మ విద్యా
యాం, యోగశాస్త్రే, శ్రీ కృషార్జున సంవాదే క్షేత్రక్షేత్రజ్ఞ విభా
గయోగోనామ త్రయోదశోధ్యాయః.



ఓం శ్రీకృష్ణ పరబ్రహ్మణే నమః



# శ్రీ భగవాన్ గీత

## పద్నాలుగవ అధ్యాయము

## గుణత్రయ విభాగ యోగము ..!

**ఓం పరం భూయః ప్రవక్ష్యామి**
**జ్ఞానానాం జ్ఞానముత్తమమ్ ।**
**యద్జ్ఞాత్వా మునయః స్సర్వే**
**పరాం సిద్ధిమితో గతాః ॥**

**1 (525)**

ఓ అర్జునా!:- దేనిని తెలుసుకొని మునులు అందరూ ఈ సంసార బంధం నుండి విడిపడి సర్వోత్తమమైన మోక్షము ను పొందెనో అట్టి పరమాత్మ విషయమైనటువంటి జ్ఞాన

ములలోకెల్ల ఉత్తమమైన జ్ఞానమును మరల చెబుతున్నాను.

ఓం ఇదం జ్ఞానముపాశ్రిత్య
మమ సాధర్మ్యమాగతాః ।
సర్గే౽పి నోపజాయన్తే
ప్రళయే న వ్యథన్తి చ ॥

2 (526)

ఈ జ్ఞానమును ఆశ్రయించి జనులు నాతో ఐక్యమైన వారు సృష్టి కాలమున జన్మింపరు. ప్రళయ కాల మున నశింపరు. జననమరణము లేకుండా ఉంటారు.

ఓం మమ యోనిర్మహద్బ్రహ్మ
తస్మిన్గర్భం దధామ్యహమ్ ।





**సమ్భవ: స్సర్వభూతానాం**

**తతో భవతి భారత! ॥ 3 (527)**

ఓ అర్జునా!:- గొప్పదైన మూల ప్రకృతి నాయొక్క సర్వభూతముల ఉత్పత్తి(గర్భ) స్థానము. దాని యందు నేను గర్భ కారణమైన చైతన్య రూపము అయిన బీజమును ఉంచుతున్నాను. దాని వలన సమస్త ప్రాణులు (ఉత్పత్తి) పుట్టుచున్నవి.

**ఓం సర్వయోనిషు కౌన్తేయ!**

**మూర్తయస్సంభవన్తి యా: ।**

**తాసాం బ్రహ్మ మహద్యోని:**

**అహం బీజప్రద: పితా ॥**

**4 (528)**





ఓ అర్జునా!:- దేవ మనుష్యుల సమస్త జాతులందును ఏశరీరములు పుట్టుచున్నవో వాటికి మూల ప్రకృతియే(మాయ) మాతృస్థానము(తల్లిని), నేను బీజమును ఉంచునట్టి తండ్రిని.

**ఓం సత్త్వం రజ స్తమ ఇతి**
**గుణాః ప్రకృతిసమ్భవాః ।**
**నిబధ్నన్తి మహాబాహో!**
**దేహే దేహినమవ్యయమ్ ॥**

**5 (529)**

గొప్పబాహువులు గల ఓ అర్జునా :-ప్రకృతి వలన పుట్టిన సత్వ రజస్తమోగుణములు మూడును నాశరహితుడైన ఆత్మను దేహమునందు బంధించువైచుచున్నది.

**ఓం తత్ర సత్త్వం నిర్మలత్వాత్**

ప్రకాశక మనామయమ్ ।
సుఖసఙ్గేన బధ్నాతి
జ్ఞానసఙ్గేన చానఘ! ॥ **6 (530)**

పాపరహితుడైన ఓ అర్జునా! ఈ– సత్వరజస్తమోగుణములలో సత్వగుణము నిర్మలమైనది అగుట వలన ప్రకాశమును కలుగజేయునది. దోషరహితమైనది. సుఖాశక్తి చేత జ్ఞానాశక్తి చేత జీవుడిని బంధిస్తుంది.

ఓం రజో రాగాత్మకం విద్ధి
తృష్ణాసఙ్గసముద్భవమ్ ।
తన్నిబధ్నాతి కౌన్తేయ!
కర్మసఙ్గేన దేహినమ్ ॥
**7 (531)**







ఓ అర్జునా!:- రజోగుణము దృశ్య విషయములయందు ప్రీతిని కలిగింపచేయునవి. తృష్ణను కోరికను ఆసక్తిని కలుగజేయునవి అని తెలుసుకొనుము. కర్మమందలి ఆసక్తి చేత ఆత్మను జీవున్ని బంధిస్తుంది.

**ఓం తమస్త్వజ్ఞానజం విద్ధి**
**మోహనం సర్వదేహినామ్ ।**
**ప్రమాదాలస్యనిద్రాభి:**
**తన్నిబధ్నాతి భారత! ॥**

**8 (532)**

ఓ అర్జునా!:- తమోగుణము అజ్ఞానము చేత కలుగుచున్నది. సర్వప్రాణులకు మోహమును కలుగుజేయుచున్నది. మరపుపరాకు సోమరితనం నిద్ర మొదలగు వాని చేత జీవుడిని బంధిస్తుంది.

**ఓం సత్త్వం సుఖే సఞ్జయతి**
**రజః కర్మణి భారత! ।**
**జ్ఞానమావృత్య తు తమః**
**ప్రమాదే సఞ్జయత్యుత ॥**

**9 (533)**

ఓ అర్జునా!:- సత్వ గుణం సుఖము నందును, రజోగుణము కర్మమునందును, తమో గుణము జ్ఞానము కప్పివేచి ప్రమాదము(పొరపాటు) నందున జీవున్ని చేర్చుచున్నవి. ఆశ్చర్యము కదా!

**ఓం రజస్తమ శ్చాభిభూయ**
**సత్త్వం భవతి భారత! ।**







## రజస్సత్త్వం తమశ్చైవ
## తమస్సత్త్వం రజస్తథా ॥

**10 (534)**

ఓ అర్జునా! సత్వగుణము రజోగుణము, తమోగుణమును అణగద్రొక్కి ప్రవర్తిస్తుంది. అలాగే రజోగుణము సత్వగుణమును తమోగుణములను అణగద్రొక్కి ప్రవర్తిస్తుంది. అలాగే తమోగుణము రజోగుణమును, సత్వగుణమును అణగద్రొక్కి ప్రవర్తిసుంది.

## ఓం సర్వద్వారేషు దేహేఽస్మిన్
## ప్రకాశ ఉపజాయతే
## జ్ఞానం యదా తదా విద్యాత్
## వివృద్ధం సత్త్వమిత్యుత ॥

**11 (535)**





ఓ అర్జునా!:- ఎప్పుడు ఈ శరీరంలో శ్రోత్రాది ఇంద్రియ ద్వారములన్నిటి యందును ప్రకాశరూపమైన జ్ఞానము కలుగు చున్నదో అప్పుడు సత్వగుణము బాగుగావృద్ధి పొందుచున్నదని తెలుసుకొనుము.

**ఓం లోభః ప్రవృత్తి రారమ్భః**
**కర్మణా మశమస్స్పృహా ।**
**రజస్యేతాని జాయన్తే**
**వివృద్ధే భరతర్షభ! ॥ 12 (536)**

భరతవంశ శ్రేష్టుడవైన ఓ అర్జునా!:- రజోగుణము వృద్ధిని పొందినపుడు లోభము, వ్యాపకము, కర్మారంభము, అశాంతి, ఆశ అనునవి పుట్టుచుండును.





ఓం అప్రకాశోఽప్రవృత్తిశ్చ
ప్రమాదో మోహ ఏవ చ ।
తమస్యేతాని జాయన్తే
వివృద్ధే కురునన్దన! ॥13 (537)

కురువంశీయుడవగు ఓ అర్జునా! తమోగుణము అభివృద్ధి చెందినపుడు మానవునికి అవివేకము సోమరితనం అజాగ్రత్త ప్రమాదము అజ్ఞానము మోహము పుడుతూ ఉంటాయి.

ఓం యదా సత్త్వే ప్రవృద్ధే తు
ప్రలయం యాతి దేహభృత్ ।
తదోత్తమవిదాం లోకాన్
అమలాన్ప్రతిపద్యతే ॥14 (538)

సత్వగుణము అభివృద్ధి పొందినపుడు జీవుడు మరణించునో అపుడు ఆజీవులు ఉత్తమ జ్ఞానము కలవారియొక్క పరిశుద్ధ ములైనటువంటి పుణ్యలోకాలను పొందుతాడు.

**ఓం రజసి ప్రలయం గత్వా**
**కర్మసఙ్గిషు జాయతే ।**
**తథా ప్రలీన స్తమసి**
**మూఢయోనిషు జాయతే ॥**

**15 (539)**

రజోగుణము అభివృద్ధి పొందినపుడు జీవుడు మరణించి నపుడు కర్మల యందు ఆసక్తి ఉన్న వారి యందు జన్మించు చున్నారు. అట్లే తమోగుణము అభివృద్ధి చెందినపుడు అభి వృద్ధి చెందియుండగా జీవులు మరణించినపుడు పామరుల

గర్భముల యందు లేక పశుపక్ష్యాదుల యందు మూఢుల జీవుల యందు పుట్టుచున్నారు.

**ఓం కర్మణః స్సుకృతస్యాహుః**
**సాత్త్వికం నిర్మలం ఫలమ్ ।**
**రజసస్తు ఫలం దుఃఖం**
**అజ్ఞానం తమసః ఫలమ్ ॥**

**16 (540)**

సుకృతములైన సాత్విక కర్మలకు నిర్మల సుఖము ఫలము అని, రజోగుణ సంబంధమైన కర్మమునకు దుఃఖము ఫలమని, తమోగుణ సంబంధమైన కర్మకు అజ్ఞానము ఫలమని, పెద్దలు చెప్పుచున్నారు.

ఓం సత్త్వాత్సంజాయతే జ్ఞానం
రజసో లోభ ఏవ చ ।
ప్రమాదమోహౌ తమసో
భవతోఽజ్ఞాన మేవ చ ॥

**17 (541)**

సత్త్వగుణము వలన జ్ఞానం కలుగుతుంది. రజోగుణము వలన లోభము కలుగుతంది. తమోగుణము వలన మరపు మోహము భ్రమ అజ్ఞానము కలుగుచున్నవి.

ఓం ఊర్ధ్వం గచ్ఛన్తి సత్త్వస్థాః
మధ్యే తిష్ఠన్తి రాజసాః ।
జఘన్యగుణవృత్తిస్థాః







## అధో గచ్ఛన్తి తామసాః ॥

**18 (542)**

సత్వగుణము కలవారు మరణించిన తరువాత ఊర్ధ్వలోకములకు వెళ్లు చున్నారు. రజోగుణము కలవారు మరణించిన తదుపరి మధ్యమైనటువంటి మనుష్య లోకమున పుట్టుచున్నారు. తమోగుణము కలవారు మరణించిన తరువాత నీచగుణ ప్రవృత్తి గల పాతాలాది అదోలోకములకు అల్పములైన పశుజన్మాదులైన జన్మమును పొందుచున్నారు.

**ఓం నాన్యం గుణేభ్యః కర్తారం**
**యదా ద్రష్టాఽనుపశ్యతి ।**
**గుణేభ్యశ్చ పరం వేత్తి**







**మద్భావం సోఽధిగచ్ఛతి ॥**

**19 (543)**

ఓ అర్జునా!:- ఆత్మజ్ఞాని గుణముల కంటే ఇతరమును కర్తలేడు అని చూస్తాడు. గుణాల కంటే తనను వేరుగా అర్థం చేసుకుంటారు. అప్పుడు అతడు(ఆత్మజ్ఞాని) నా స్వ రూపమును(మోక్షమును) పొందుచున్నాడు.

**ఓం గుణానేతానతీత్య త్రీన్**
**దేహీ దేహసముద్భవాన్ ।**
**జన్మమృత్యుజరాదుఃఖైః**
**విముక్తోఽమృతమశ్నుతే ॥**

**20 (544)**

ఓ అర్జునా!:- జీవుడు పుట్టుటకు కారణ భూతములైన ఈమూడు గుణములే. ఈ మూడు గుణములను దాటివేయుచున్నాడు. పుట్టుక, చావు, ముసలితనం దుఃఖములు అని వాని చేత విడువబడిన వాడై మోక్షమును జనన,మరణ రహితమైన ఆత్మస్థితిని పొందుచున్నాడు.

**ఓం కై ర్లింగై స్త్రీన్గుణా నేతాన్**
**అతీతో భవతి ప్రభో! ।**
**కిమాచార: కథం చైతాన్**
**త్రీన్గుణా నతివర్తతే ॥21 (545)**

ప్రభువైన ఓ కృష్ణా!:- ఈ మూడు గుణములను జయించిన పురుషుడు యొక్క లక్షణం 'ఏమిటి? అతడి ఆచారము, ప్రవర్తన, ఎలా కలిగి ఉంటుంది? మరియు ఈ మూడు







గుణములను అతడు ఏవిధముగా దాటివేయగలుగును?

**ఓం ప్రకాశం చ ప్రవృత్తిం చ**
**మోహమేవ చ పాణ్డవ! ।**
**న ద్వేష్టి సంప్రవృత్తాని**
**న నివృత్తాని కాంక్షతి ॥**

**22 (546)**

ఓ అర్జునా!:– ప్రకాశంగాని, ప్రవృత్తిగాని, మోహం గాని, కలిగినపుడు ద్వేషించనివాడు, తొలగినపుడు కాంక్షించని వాడు, గుణాతీతుడు.

**ఓం ఉదాసీనవదాసీనో**
**గుణై ర్యో న విచాల్యతే ।**

**గుణా వర్తన్త ఇత్యేవ**
**యో ఽవతిష్ఠతి నేఙ్గతే ॥**

**23 (547)**

ఓ అర్జునా!:– ఉదాసీనుడు వలె ఉండువాడు. గుణాలచేత చలించనివాడు గుణాలు గుణాలలో ప్రవర్తిస్తున్నాయని తెలిసి స్థిరంగా ఉండేవాడు గుణాతీతుడు.

**ఓం సమదుఃఖసుఖస్స్వస్థః**
**సమలోష్టాశ్మకాఞ్చనః ।**
**తుల్యప్రియాప్రియో ధీరః**
**తుల్యనిన్దాత్మసంస్తుతిః ॥**

**24 (548)**

ఓ అర్జునా!:- శోక,సుఖాలలో సమంగా ఉండేవాడు, ఆత్మస్థితుడు ,సమలోష్టాశ్మ కాంచనుడు, ప్రియ అప్రియా లలోసముడు నిందా స్తుతులలో, సమబుద్ధిగల ధీరుడు గుణాతీతుడు.

**ఓం మానావమానయోస్తుల్య:**
**తుల్యో మిత్రారిపక్షయో: ।**
**సర్వారమ్భపరిత్యాగీ**
**గుణాతీతస్స ఉచ్యతే ॥**

**25 (549)**

పార్థ !:-మానము అవమానాల యందు సమబుద్ధి కల వాడు, మిత్రుడి యందు, శత్రువుని యందు సమంగా చూచువాడు, కర్తృత్వాభిమానము, అభిమానము లేనివాడు





గుణాతీతుడు.

**ఓం మాం చ యోఽవ్యభిచారేణ**
**భక్తియోగేన సేవతే ।**
**స గుణాన్సమతీత్యైతాన్**
**బ్రహ్మభూయాయ కల్పతే ॥**

**26 (550)**

ఓ అర్జునా!:- అచంచలమైన భక్తితో నన్ను సేవించేవాడు గుణాలను దాటిపోతాడు. బ్రహ్మత్వమును పొందటానికి అర్హుడు అవుతాడు.

**ఓం బ్రహ్మణో హి ప్రతిష్ఠాఽహం**
**అమృతస్యావ్యయస్య చ ।**







## శాశ్వతస్య చ ధర్మస్య
## సుఖస్యైకాన్తికస్య చ ॥

**27 (551)**

ఓ అర్జునా!:- అమృతస్వరూపుడు, అవ్యయ స్వరూపుడు, శాశ్వత ధర్మ స్వరూపుడు, చలించని సుఖఃరూపుడైన పర బ్రహ్మము నకు ఆశ్రయమును నేనే అయి ఉన్నాను.

ఓం ఇతి శ్రీ భగవాన్ గీతాసు ఉపనిషత్సు, బ్రహ్మ విద్యా యాం, యోగశాస్త్రే, శ్రీ కృష్ణార్జున సంవాదే గుణత్రయ విభాగయోగోనామ చతుర్దశోధ్యాయః.



ఓం శ్రీకృష్ణ పరబ్రహ్మణే నమః



# శ్రీ భగవాన్ గీత

## పదిహేనవ అధ్యాయము

## పురుషోత్తమ ప్రాప్తి యోగము ..!

**ఓం ఊర్ధ్వమూలమధశ్శాఖం**
**అశ్వత్థం ప్రాహు రవ్యయమ్ ।**
**ఛన్దాంసి యస్య పర్ణాని**
**యస్తం వేద స వేదవిత్ ॥**

**1 (552)**

ఓ అర్జునా!:- ఈ ప్రపంచమును అశ్వత్థ వృక్షము అన్నారు. దీనిమూలము పైన ఉంటుంది. దీనిశాఖలు క్రిందికి ఉంటాయి. ఇది అంతులేనిది. వేదాలే దీని ఆకులు దీనిని

తెలుసుకున్నవాడే వేదవేత్త.

**ఓం అధశ్చోర్ధ్వం ప్రసృతా స్తస్యశాఖా**
**గుణప్రవృద్ధా విషయప్రవాలాః ।**
**అధశ్చ మూలాన్యనుసన్తతాని**
**కర్మానుబన్ధీని మనుష్యలోకే ॥**

**2 (553)**

ఓ అర్జునా!:- ఈ సంసార వృక్షము యొక్క కొమ్మలు క్రిందికి పైకి(సత్వరజతమో గుణములు అభివృద్ధి పొందినవి) వ్యాపించి ఉన్నాయి. అవి గుణముల చేత వృద్ధి చెందాయి. విషయాలే వాటికి చిగుళ్ళు. మానవ లోకంలో కర్మ సంబంధాన్ని కలిగించే మొదళ్ళు క్రిందకి అల్లుకొని పోయినాయి.







**ఓం న రూపమస్యేహ తథోపలభ్యతే**
**నాన్తో న చాదిర్న చ సంప్రతిష్ఠా ।**
**అశ్వత్థమేనం సువిరూఢమూలం**
**అసంగశస్త్రేణ దృఢేన ఛిత్వా ॥**
**3 (554)**

సంసార వృక్షం యొక్క స్వరూపము. ఈ ప్రపంచంలో తెలియబడలేదు. మొదలెక్కడో, మధ్యము ఎక్కడో, అంతము ఎక్కడో అసలే తెలియడం లేదు.వ్రేళ్ళు బాగా పాతుకపోయిన ఈ సంసార వృక్షాన్ని దృఢమైన అసంగ శ్రస్తముచేత ఖండించాలి.

**ఓం తతః పదం తత్పరిమార్గితవ్యం**
**యస్మిన్గతా న నివర్తన్తి భూయః ।**





## తమేవ చాఽద్యం పురుషం ప్రపద్యే
## యత: ప్రవృత్తి: ప్రసృతా పురాణీ ॥
## 4 (555)

ఓ అర్జునా!:– 'ఏస్థానమున ప్రవేశించిన వారు మరల వెనుకకు తిరిగి రారో ,అనాది అయిన ఈసంసార ప్రవృత్తి ఎవ్వరి నుండి వ్యాపించిందో, అట్టి ఆదిదేవుడైన పరమాత్మనే శరణు పొందుచున్నాను, అనే భావంతో భగవంతున్ని వెతక వలయును.

**ఓం నిర్మానమోహా జితసజ్ఞ దోషా**
**అధ్యాత్మనిత్యా వినివృత్తకామా: ।**
**ద్వన్ద్వైర్విముక్తా స్సుఖదు:ఖసంజ్ఞై:**







**గచ్ఛన్త్యమూఢా: పదమవ్యయం తత్॥**

**5 (556)**

అర్జునా!:– మోహాభిమానాలు తొలగిన వారు సంగత్వ దోషము లేని వారు, సదా ఆత్మచింతనా పరులు, కోరికలు లేనివారు, సుఖదుఃఖ రూపాలైన ద్వంద్వాలను దాటిన వారు, మోహము లేని మహాత్మలు అవ్యయమైన నాశనము లేని మోక్షమును పొందుచున్నాడు.

**ఓం న తద్భాసయతే సూర్యో**
**న శశాఙ్కో న పావక: ।**
**యద్గత్వా న నివర్తన్తే**
**తద్ధామ పరమం మమ ॥**

**6 (557)**

ఓ అర్జునా!:- నా యొక్క ధామం దివ్యమైనది. అక్కడ చేరితే తిరిగి రావడం అంటూ ఉండదు. ఆపరందామాన్ని సూర్యుడు ప్రకాశింపచేయలేడు. చంద్రుడు వెలిగించలేడు. అగ్ని చూపలేదు.

**ఓం మమైవాంశో జీవలోకే**
**జీవభూత స్సనాతన: ।**
**మనష్షష్ఠాణీన్ద్రియాణి**
**ప్రకృతిస్థాని కర్షతి ॥ 7 (558)**

ఓ అర్జునా!:- సనాతనమైన నా అంశమే సంసారంలో జీవ రూపంతో ఉన్నది. ప్రకృతిలోని ఇంద్రియములు, మనస్సును ఆరింటిని తన వైపునకు ఆకర్షిస్తూ ఉంది.







**ఓం శరీరం యదవాప్నోతి**
**యచ్చాప్యుత్క్రామతీశ్వర: ।**
**గృహీత్వైతాని సంయాతి**
**వాయుర్గన్ధానివాశయాత్ ॥**

**8 (559)**

ఓ అర్జునా!:- గాలి పోతూ పోతూ పువ్వులలోని సుగంధాన్ని వెంట తీసుకొని పోతున్నది. అలాగే జీవుడు ఒక్క శరీరాన్ని విడిచిపెట్టి మరొక శరీరంలో ప్రవేశించేటప్పుడు ఇంద్రియాలు మనస్సు అను ఆరింటిని వెంట తీసుకొని పోతాడు.

**ఓం శ్రోత్రం చక్షు: స్పర్శనం చ**
**రసనం ఘ్రాణమేవ చ ।**





**అధిష్ఠాయ మనశ్చాయం**
**విషయానుపసేవతే ॥ 9 (560)**

ఓ అర్జునా!:- ఈ జీవులు చెవిని, కంటిని, చర్మమును, నాలుకను, ముక్కును, మనస్సును ఆశ్రయించి శబ్దాది విషయములను అనుభవించుచున్నాడు.

**ఓం ఉత్క్రామన్తం స్థితం వా  పి**
**భుఞ్జానం వా గుణాన్వితమ్ ।**
**విమూఢా నానుపశ్యన్తి**
**పశ్యన్తి జ్ఞానచక్షుషః ॥ 10 (561)**

ఓ అర్జునా!:- ఒక శరీరం నుండి మరియొక శరీరమునకు బయలుదేరు చున్నప్పుడును లేక శరీరమున ఉన్నప్పుడును





లేక విషయములను అనుభవించుచున్నపుడును సత్వాది గుణములతో కూడినప్పుడు అగు ఈజీవాత్మను అజ్ఞానులు చూడలేరు. జ్ఞానదృష్టి కలవారు మాత్రము చూచుచున్నారు ( ఆయా క్రియలు జరుగుచున్నప్పుడు అతనిని అజ్ఞానులు తెలుసుకోలేరు.జ్ఞానులు మాత్రము తెలుకోగలరని భావము)

**ఓం యతన్తో యోగినశ్చైనం**
**పశ్యన్త్యాత్మన్యవస్థితమ్ ।**
**యతన్తో ఽప్యకృతాత్మానో**
**నైనం పశ్యన్త్య చేతస: ॥**

**11 (562)**

ఓ అర్జునా!:- ఆత్మసాక్షాత్కారమునకు ప్రయత్నం చేసే యోగులు తమయందు ఉన్న ఆత్మ స్వరూపమును చూచు

చున్నారు. అభ్యాసపరులైనను అజ్ఞానులు పరమాత్మను (చిత్తశుద్ధిలేని వారు) చూడలేకపోవుచున్నారు.

**ఓం యదాదిత్యగతం తేజో**
**జగద్భాసయతే ఖిలమ్ ।**
**యచ్చన్ద్రమసి యచ్చాగ్నౌ**
**తత్తేజో విద్ధి మామకమ్ ॥**
**12 (563)**

ఓ అర్జునా!:- సూర్యుని యందే తేజస్సు ప్రపంచమంతను ప్రకాశింప చేయుచున్నదో. అలాగే చంద్రుని యందును, అగ్ని యందను ఏ తేజస్సు కలదో ఇది అంతాకూడా నాదే అని తెలుసుకో.

**ఓం గామావిశ్య చ భూతాని**







**ధారయామ్యహమోజసా ।**
**పుష్ణామి చౌషధీస్సర్వాః**
**సోమో భూత్వా రసాత్మకః ॥**

**13 (564)**

అర్జునా!:- నేను భూమిలో ప్రవేశించి నా అసమాన శక్తి చేత సమస్త భూతాలను ధరించుచున్నాను(నిలుపుచున్నాను). రసస్వరూపుడగు చంద్రుడినై సమస్త ఓషధలన్నింటిని (సస్యసములు) అన్నింటిని పోషించుచున్నాను.

**ఓం అహం వైశ్వానరో భూత్వా**
**ప్రాణినాం దేహమాశ్రితః ।**
**ప్రాణాపానసమాయుక్తః**







## పచామ్యన్నం చతుర్విధమ్ ॥

**14 (565)**

ఓ అర్జునా!:- నేను వైశ్వానర రూపములో జఠరాగ్నిగా వుండి ప్రాణుల శరీరములను ఆశ్రయించి ఉన్నాను. ప్రాణ అపాన వాయువులతో కలిసి నాలుగు రకాలైన అన్నముల ను పచనము చేయుచున్నాను.

**ఓం సర్వస్య చాహం హృది సన్నివిష్టో**
**మత్తస్స్మృతిర్జ్ఞానమపోహనం చ ।**
**వేదైశ్చ సర్వైరహమేవ వేద్యో**
**వేదాన్తకృద్వేదవిదేవ చాహమ్ ॥**

**15 (566)**

ఓ అర్జునా!:- సర్వహృదయాలలో నేనే ఉన్నాను. నావల్లనే జ్ఞాపకశక్తి, జ్ఞానము, వాటి మరపు కూడా కలుగుతూ ఉన్నాయి. సమస్త వేదముల చేత తెలియబడదగిన వాడను నేనే. నేనే వేదాంత కర్తను, వేదమును తెలిసిన వాడును కూడా నేనే.

**ఓం ద్వావిమౌ పురుషౌ లోకే**
**క్షరశ్చాక్షర ఏవ చ ।**
**క్షరస్సర్వాణి భూతాని**
**కూటస్థో క్షర ఉచ్యతే ॥**

**16 (567)**

లోకములో పురుషులు ఇద్దరు ఉన్నారు. ఒకరు క్షరపురుషుడు, మరొకరు అక్షర పురుషుడు, సర్వభూతములు క్షర

ములు. కూటస్థుడు అక్షర స్వరూపుడు అని చెప్పబడుచున్నారు.

**ఓం ఉత్తమ: పురుషస్త్వన్య:**
**పరమాత్మేత్యుదాహృత: ।**
**యో లోకత్రయమావిశ్య**
**బిభర్త్యవ్యయ ఈశ్వర: ॥**
**17 (568)**

ఓ అర్జునా!:- ఎవడు మూడు లోకములలోను ప్రవేశించి వాటిని భరించుచున్నాడో అట్టి ఉత్తమ పురుషుడే నాశరహితుడు, జగన్నియామకుడు, క్షరాక్షరులు కంటెను వేరైన వాడగు ఉత్తమ పురుషుడిని పరమాత్మ అని అంటారు.

**ఓం యస్మాత్ క్షరమతీతోఽహం**

**అక్షరాదపి చోత్తమః ।**
**అతో   స్మి లోకే వేదే చ**
**ప్రథితః పురుషోత్తమః ॥ 18 (569)**

నేను క్షరస్వరూపుని కంటే మించినవాడను, క్షరము కంటే, అక్షరము కంటే, ఈరెండిటిని అతిక్రమించి ఉన్నవాడను అందుచేత లోకముల యందలి వేదము నందు పురుషోత్తముడని ప్రసిద్ధికెక్కి ఉన్నాను.

**ఓం యో మామేవ మసమ్మూఢో**
**జానాతి పురుషోత్తమమ్ ।**
**స సర్వవిద్భజతి మాం**
**సర్వభావేన భారత! ॥ 19 (570)**

ఓ అర్జునా!:– ఎవరు మోహము నుండి విడిపడిన వాడు పురుషోత్తమ స్వరూపమును తెలుసుకున్నవాడు. సమస్తమును తెలిసిన వాడు అవుతాడు. అతడు అన్ని విధములుగా నన్ను భజించుచున్నాడు.

**ఓం ఇతి గుహ్యతమం శాస్త్రం**
**ఇదముక్తం మయాఽనఘ ।**
**ఏతద్బుద్ధ్వా బుద్ధి మాన్స్యాత్**
**కృతకృత్యశ్చ భారత! ॥20 (571)**

ఓ అర్జునా !:–అతి రహస్యమైన ఈ గీతా శాస్త్రమును నీకు బోధించితిని. దీనిని చక్కగా తెలుసుకున్నవాడు బుద్ది మంతుడు అవుతాడు.కృత కృత్యుడు అవుతాడు.

ఓం ఇతి శ్రీ భగవాన్ గీతాసు ఉపనిషత్సు, బ్రహ్మ విద్యా యాం, యోగశాస్త్రే, శ్రీ కృషార్జున సంవాదే పురుషోత్తమ ప్రాప్తియోగో నామ పంచదశోధ్యాయః.



ఓం శ్రీకృష్ణ పరబ్రహ్మణే నమః



# శ్రీ భగవాన్ గీత

## పదహారవ అధ్యాయము

## దైవాసురసమ్పద విభాగయోగము ..!

**ఓం అభయం సత్త్వసంశుద్ధి:**
**జ్ఞానయోగవ్యవస్థితి: ।**
**దానం దమశ్చ యజ్ఞశ్చ**
**స్వాధ్యాయస్తప ఆర్జవమ్ ॥**
**1 (572)**

ఓ అర్జునా!:- అభయము, సత్త్వసంశుద్ధి ,జ్ఞానయోగనిష్ఠ, దానశీలము, ఇంద్రియ నిగ్రహము, యజ్ఞము, వేదాధ్యయ

నము, తపస్సు, ఋజుత్వము ఇవి దైవీ సంపదతో జన్మించిన వారిలో కనిపిస్తాయి.

**ఓం అహింసా సత్యమక్రోధ:**
**త్యాగశ్శాన్తి రపైశునమ్ ।**
**దయా భూతేష్వలోలత్వం**
**మార్దవం హ్రీరచాపలమ్ ॥**

**2 (573)**

ఓ అర్జునా!:- అహింస సత్యము, క్రోధములేకుండుట త్యాగము, శాంతము ,చాడీలు, చెప్పకుండుట, ప్రాణుల యందు దయ, అసంగత్వము, మృదుత్వము, సిగ్గు, చపలత్వము లేకుండా ఉండుట దైవీసంపదతో జన్మించిన వారిలో ఇవి కనబడతాయి.

**ఓం తేజ: క్షమా ధృతిశ్శౌచం**
**అద్రోహో నాతిమానితా ।**
**భవన్తి సంపదం దైవీం**
**అభిజాతస్య భారత! ॥ 3 (574)**

ఓ అర్జునా!:- తేజము, ఓర్పు ధైర్యము శుభ్రత, ద్రోహము చేయకుండుట ,గర్వము లేకుండుట, దైవీ సంపదతో జన్మించిన వారిలో ఇవి కనబడతాయి.

**ఓం దంభో దర్పో ఽభిమానశ్చ**
**క్రోధ: పారుష్యమేవ చ ।**
**అజ్ఞానం చాభిజాతస్య**
**పార్థ! సంపదమాసురీమ్ ॥**
**4 (575)**

నీకు విజయమును చేకూర్చునది సత్యము

ఓ అర్జునా!:- ధంబము, గర్వము, దురభిమానము, క్రోధము, పౌరుష్యం(కఠినము), అజ్ఞానము ఈ లక్షణాలు అసుర సంపద గల వానికి కనబడతాయి.

**ఓం దైవీ సంపద్విమోక్షాయ**
**నిబన్ధాయాసురీ మతా ।**
**మాశుచ స్సంపదం దైవీం**
**అభిజాతో౽సి పాణ్డవ! ॥**
**5 (576)**

దైవీ సంపద మోక్షమును, అసుర సంపద బంధమును, కలిగిస్తాయి. అర్జునా నువ్వు దైవీసంపద యందు కలవాడ వు అందుచేత దుఃఖించకు.

**ఓం ద్వౌ భూతసర్గౌ లోకే స్మిన్**







దైవ ఆసుర ఏవ చ ।
దైవో విస్తరశః ప్రోక్తః
ఆసురం పార్థ! మే శృణు ॥
**6 (577)**

ఓ అర్జునా! ఈ లోకములో దైవమని అసురమని రెండు రకాలైన ప్రాణులు పుట్టుక కలిగి ఉన్నాయి. దైవీ సంపదను నీకు విస్తారంగా చెప్పాను. ఇక ఆసురీసంపదను గూర్చి చెబుతాను. వినుము.

ఓం ప్రవృత్తిం చ నివృత్తిం చ
జనా న విదురాసురాః ।
న శౌచం నాపి చాచారో
న సత్యం తేషు విద్యతే ॥ **7 (578)**

ఓ అర్జునా!:- అసుర స్వభావం కలిగిన జనులు ప్రవృత్తి గాని నివృత్తి గాని ఎరుగరు. వారికి శుచిత్వముగాని, ఆచారముగాని, సత్యముగాని అసలే ఉండవు.

**ఓం అసత్య మప్రతిష్ఠం తే**
**జగదాహురనీశ్వరమ్ ।**
**అపరస్పరసంభూతం**
**కిమన్యత్కామహైతుకమ్ ॥**

**8 (579)**

ఓ అర్జునా!:- ఈ జగత్తు అసత్యమనియు నిరాధారమనియు అనీశ్వరమనియు, పరస్పర సంయోగజనితమని, కామమే కారణమయినదని దీనికి మరొక కారణం ఏముంది అని అసురులు వాదిస్తారు.

ఓం ఏతాం దృష్టిమవష్టభ్య
నష్టాత్మానో ఽల్పబుద్ధయః ।
ప్రభవన్త్యుగ్రకర్మాణః
క్షయాయ జగతో ఽహితాః ॥
**9 (580)**

ఓ అర్జునా!:- అసురమానవులు నష్టాత్ములు, అల్పబుద్ధులు, క్రూరకర్ములు లోకానికి హితులుకారు శత్రువులు,వీరులోక వినాశము కొరకు పుట్టుచున్నారు.

ఓం కామమాశ్రిత్య దుష్పూరం
దమ్భమానమదాన్వితాః ।
మోహాద్గృహీత్వాఽసద్గ్రాహాన్







**ప్రవర్తన్తేఽశుచివ్రతాః ॥**
**10 (581)**

ఓ అర్జునా!:- ఆసురీ మానవుల కామము తృప్తి చెందేది కాదు. డాంభికము, అభిమానము, మదము, కలిగి ఉంటారు. చెడ్డ పట్టుదలకు పోతారు. భ్రష్టాచారులై ప్రవర్తిస్తారు.

**ఓం చిన్తామపరిమేయాం చ**
**ప్రళయాన్తాముపాశ్రితాః ।**
**కామోపభోగపరమా**
**ఏతావదితి నిశ్చితాః ॥11 (582)**

అర్జునా!:- అసుర సంపద కలవారి చింతకు హద్దే లేదు. మరణం వరకు సాగుతూనే ఉంటుంది. కామోప భోగమే

గాని మరొక పురుషార్థం లేదని నిశ్చయించు కుంటారు.

**ఓం ఆశాపాశశతైర్బద్ధా:**
**కామక్రోధపరాయణా: ।**
**ఈహన్తే కామభోగార్థం**
**అన్యాయేనార్థ సంచయాన్ ॥**
**12 (583)**

ఓ అర్జునా!:- వందలాది ఆశపాశాల చేత బంధింపబడి ఉంటారు. క్రామ క్రోధాలనే ముఖ్యంగా ఆశ్రయించుకొని ఉంటారు. కామ భోగములు అనుభవించుట కొరకు అన్యాయంగా ధనాన్ని కూడబెట్టుకుంటారు.

**ఓం ఇదమద్య మయా లబ్ధం**
**ఇమం ప్రాప్స్యే మనోరథమ్ ।**

ఇదమస్తీదమపి మే
భవిష్యతి పునర్ధనమ్ ॥
13 (584)

ఓ అర్జునా!:– నేను ఇంత ధనము సంపాదించాను. ఈ కోరికలు కూడా తీర్చుకుంటాను. ఇప్పుడు మాత్రము ఈ మాత్రం వుంది. ముందు ముందు కూడా ఇంకా వస్తుంది.

ఓం అసౌ మయా హతశ్శత్రుః
హనిష్యే చాపరానపి ।
ఈశ్వరోఽహ మహం భోగీ
సిద్ధోఽహం బలవాన్సుఖీ ॥
14 (585)

ఓ అర్జునా!:- ఈ శత్రువును చంపేశాను. మిగిలిన వాళ్ళను కూడా చంపేస్తాను. నేను నియంతను. నేను భోగిని, నేను సిద్ధున్ని, బలవంతుడిని, సుఖిని.

**ఓం ఆఢ్యోఽభిజనవానస్మి**
**కోఽన్యోఽస్తి సదృశో మయా ।**
**యక్ష్యే దాస్యామి మోదిష్య**
**ఇత్యజ్ఞానవిమోహితాః ॥**
**15 (586)**

నేను ఐశ్వర్యవంతున్ని, ఉన్నత వంశంలో పుట్టిన వాడిని నాతో సమానంగా ఎవడున్నాడు? యజ్ఞాలు చేస్తాను, దానాలు ఇస్తాను, ఆనందిస్తాను ఇలా అజ్ఞాన మోహితులై ఉంటారు.







ఓం అనేకచిత్తవిభ్రాన్తా
మోహజాలసమావృతాః ।
ప్రసక్తాః కామభోగేషు
పతన్తి నరకేఽశుచౌ ॥
16 (587)

అనేక విధాలైన ఆలోచనలతో భ్రాంతి చెందుతాడు. మోహ జాలంలో చుట్టబడి ఉంటారు. కామభోగాల యందే ఆసక్తి కలిగి ఉంటారు. అశుద్ధమైన నరకంలో పడతారు.

ఓం ఆత్మసమ్భావితాః స్తబ్ధా
ధనమానమదాన్వితాః ।
యజన్తే నామయజ్ఞైస్తే




**దమ్భేనావిధిపూర్వకమ్ ॥**
**17 (588)**

ఓ అర్జునా!:- అసుర జనులు ఆత్మస్తుతి కలవారు. ధనము ఉందని మదము, అభిమానంతో ఉంటారు. వారి చేసే యజ్ఞాలు పేరుకు మాత్రమే అంతా డంభమే. అశాస్త్రీయమే.

**ఓం అహఙ్కారం బలం దర్పం**
**కామం క్రోధం చ సంశ్రితాః ।**
**మామాత్మ పరదేహేషు**
**ప్రద్విషన్తోఽభ్యసూయకాః ॥**
**18 (589)**

వారు అహంకారమును, బలమును, గర్వమును, కామమును, క్రోధమును ఆశ్రయించినవారు. వారిలోను,

ఇతరులలోను ఉన్న నన్ను అసూయతో చూచుచున్నారు. ద్వేషిస్తున్నారు.శాస్త్ర విరుద్ధంగా ఉన్నారు.

**ఓం తానాహం ద్విషత: క్రూరాన్**
**సంసారేషు నరాధమాన్ ।**
**క్షిపామ్యజస్రమశుభాన్**
**ఆసురీష్వేవ యోనిషు ॥**
**19 (590)**

ఓ అర్జునా!:- అసుర స్వభావం గల మానవుడు ద్వేషించే నరాధములు, క్రూర స్వభావులు, పాప కార్యాలు చేస్తారు. వీరిని మృత్యు సంసారాలలో నీచ జన్మలలోకి నెట్టి వేస్తాను.

**ఓం ఆసురీం యోనిమాపన్నా**







**మూఢా జన్మని జన్మని ।**
**మామప్రాప్యైవ కౌన్తేయ!**
**తతో యాన్త్యధమాం గతిమ్ ॥**

**20 (591)**

ఓ అర్జునా!:– అసుర సంబంధమైన జన్మమును పొందిన మూఢులు, ప్రతిజన్మ యందు నన్ను పొందలేరు. సరికదా! అంతకంటే నీచమైన జన్మలలోకి జారిపోతూ జన్మమును పొందుతూ ఉంటారు.

**ఓం త్రివిధం నరకస్యేదం**
**ద్వారం నాశనమాత్మన: ।**
**కామ: క్రోధస్తథా లోభ:**

## తస్మాదేతత్త్రయం త్యజేత్ ॥

**21 (592)**

ఓ అర్జునా!:- కామము, క్రోధము, లోభము అని ఈమూడు
ను నరకద్వారములు. ఇవి జీవునకు నాశనము కలుగజేయు
ను. కావున ఈమూడింటిని విడనాడవలెను (త్యజించవలెను)
(కామము, క్రోధము, లోభము అను ఈమూడు అసుర
సంపద నరకమునకు ద్వారములని చెప్పబడును.)

## ఓం ఏతైర్విముక్త: కౌన్తేయ!
## తమోద్వారై స్త్రిభిర్నర: ।
## ఆచరత్యాత్మన శ్రేయ:
## తతో యాతి పరాం గతిమ్ ॥

**22 (593)**







అర్జునా!:- కామక్రోధ లోభాలు అజ్ఞాన (నరక) ద్వారాలు. వాటి నుండి విడిపడిన వారు హితమును శ్రేయస్సును అందుకుంటున్నాడు. అందువలన మోక్షగతి అయిన ఉత్తమ గతిని పొందుచున్నాడు.

**ఓం యశ్శాస్త్రవిధిముత్సృజ్య**
**వర్తతే కామకారత: ।**
**న స సిద్ధిమవాప్నోతి**
**న సుఖం న పరాంగతిమ్ ॥**

**23 (594)**

అర్జునా!:- ఎవ్వరు శాస్త్ర విధిని విడిచిపెట్టి తను ఇష్టానుసారము ప్రవర్తించేవాడు సిద్ధిని పొందలేడు. సుఖాన్ని పొందడు. పరమగతిని మోక్షమును పొందలేడు.







**ఓం తస్మాచ్ఛాస్త్రం ప్రమాణం తే**
**కార్యాకార్యవ్యవస్థితౌ ।**
**జ్ఞాత్వా శాస్త్రవిధానోక్తం**
**కర్మ కర్తుమిహార్హసి ॥ 24 (595)**

అర్జునా!:–కాబట్టి నీవు చేయదగినదియు, చేయరానిదియు నిర్ణయించుచున్నప్పుడు శాస్త్రము ప్రమాణము అయి ఉన్నది. శాస్త్రము చెప్పినది అనుసరించి నీవు ఈ ప్రపంచమున కర్మమును ఆచరించి చేయవచ్చును.

ఓం ఇతి శ్రీ భగవాన్ గీతాసు ఉపనిషత్సు,బ్రహ్మ విద్యాయాం, యోగశాస్త్రే, శ్రీ కృష్ణార్జున సంవాదే దైవాసురసమ్పద్విబాగ యోగో నామ షోడశోధ్యాయః.





ఓం శ్రీకృష్ణ పరబ్రహ్మణే నమః

# శ్రీ భగవాన్ గీత

## పదిహేడవ అధ్యాయము

## శ్రద్ధాత్రయవిభాగ యోగము ..!

**ఓం యే శాస్త్రవిధిముత్సృజ్య**
**యజన్తే శ్రద్ధయాన్వితా: ।**
**తేషాం నిష్ఠా తు కా కృష్ణ!**
**సత్త్వమాహో రజస్తమ: ॥**

**1 (596)**

ఓ కృష్ణా!:– కొందరు శాస్త్రోక్తంగా విధానమును విచిడిపెట్టి శ్రద్ధతో పూజలు చేస్తారో వారి యొక్క స్థితి సాత్వికమా? రాజసమా? ఏది అయి ఉన్నది.

జనన మరణాలు లేకుండా చేయునది ఆత్మజ్ఞానం







ఓం త్రివిధా భవతి శ్రద్ధా
దేహినాం సా స్వభావజా ।
సాత్త్వికీ రాజసీ చైవ
తామసీ చేతి తాం శృణు ॥
**2 (597)**

ఓ అర్జునా!:- ప్రాణుల యొక్క స్వభావం వలన పుట్టిన శ్రద్ధ మానవులకు మూడు విధాలుగా ఉన్నాయి. అవి సాత్త్వికము, రాజసము, తామసము వాటిని గూర్చి వివరంగా చెబుతాను వినుము.

ఓం సత్త్వానురూపా సర్వస్య
శ్రద్ధా భవతి భారత! ।
శ్రద్ధామయోఽయం పురుషో

**యో యచ్ఛ్రద్ధ స్స ఏవ సః ॥**

**3 (598)**

ఓ అర్జునా!:- సమస్త జీవులకు వారి వారి మనస్సును బట్టి అందరికి శ్రద్ధ కలుగుతూ ఉంటుంది. శ్రద్ధే జీవుని యొక్క గుణము. స్వరూపము. ఎవ్వరికి ఎలాంటి శ్రద్ధ ఉందో వాళ్ళు అలాగే ప్రవర్తిస్తూ ఉంటారు.

**ఓం యజన్తే సాత్త్వికా దేవాన్**

**యక్షరక్షాంసి రాజసాః ।**

**ప్రేతాన్భూతగణాంశ్చాన్యే**

**యజన్తే తామసా జనాః ॥ 4 (599)**

ఓ అర్జునా!:- సాత్వికులు దేవతలను పూజిస్తారు. రాజసులు యక్షులను, రాక్షసులను పూజిస్తారు, తామసులు భూతప్రేతా







లను పూజిస్తారు.

**ఓం అశాస్త్రవిహితం ఘోరం**

**తప్యన్తే యే తపో జనాః ।**

**దమ్భాహంకారసంయుక్తాః**

**కామరాగబలాన్వితాః ॥ 5 (600)**

ఓ అర్జునా!:– అసుర స్వభావులు డంభముతో అహంకారం తో ఉంటారు. కామ, రాగ బలాన్వితులు, శాస్త్ర విరుద్ధంగా ఘోరమైన తపస్సులు చేస్తారు.

**ఓం కర్శయన్తశ్శరీరస్థం**

**భూతగ్రామమచేతసః ।**

**మాం చైవాన్తశ్శరీరస్థం**





**తాన్విద్ధ్యాసురనిశ్చయాన్ ॥**

**6 (601)**

దేహమునందు ఉన్న ఇంద్రియాలను శుష్కింప చేస్తారు, లోపలఉన్న నన్ను శరీరములో కృశింపచేస్తారు. వీళ్ళంద రూ అవివేకులు. అసుర జీవనం కలవారని తెలుసుకో.

**ఓం ఆహారస్త్వపి సర్వస్య**
**త్రివిధో భవతి ప్రియః ।**
**యజ్ఞస్తపస్తథా దానం**
**తేషాం భేదమిమం శృణు ॥**

**7 (602)**

ఆహారం కూడా అందిరికి మూడు విధాలుగా ప్రియంగా ఉంది. అలాగే యజ్ఞము, తపస్సు, దానము కూడా మూడు







విధాలుగా ఉన్నాయి. వాటిలో ఆంత్యరాన్ని చెబుతాను విను.

**ఓం ఆయుస్సత్త్వబలారోగ్య**
**సుఖప్రీతివివర్ధనా: ।**
**రస్యాస్స్నిగ్ధా: స్థిరా హృద్యా**
**ఆహారాస్సాత్త్వికప్రియా: ॥**

**8 (603)**

ఓ అర్జునా!:- ఆయుష్షును, మనోబలమును, దేహబలమును, ఆరోగ్యబలమును, సుఖమును, సౌఖ్యమును, ప్రీతిని వృద్ధిచెందించినవి. అలాగే రసపూర్ణమైనది, చమురు గలవియు, చాలాకాలము ఉండునవియు, మనోహరములైనవియు అగు ఆహారము సాత్వికులకు ప్రియమైనవి.







**ఓం కట్వామ్లలవణాత్యుష్ణ**
**తీక్ష్ణరూక్షవిదాహిన: ।**
**ఆహారా రాజసస్యేష్టా**
**దు:ఖశోకా ఽ మయప్రదా: ॥**

**9 (604)**

చేదు, పులుపు, ఉప్పు, మిక్కిలి వేడి, కారము, రసహీనము, దాహం కలిగించేవి అయిన పదార్థాలు మరియు దుఃఖము ను వ్యాకులత్వమును రజోగుణము కలవారికి ఇష్టములై యున్నాయి.

**ఓం యాతయామం గతరసం**
**పూతి పర్యుషితం చ యత్ ।**

**ఉచ్ఛిష్టమపి చామేధ్యం**
**భోజనం తామసప్రియమ్ ॥**

**10 (605)**

వండిన పిమ్మట ఒక జాము దాటినదియు సారము నశించు నదియు దుర్గంధమైనది, పాచిపోయినది, ఒకరు తినగా మిగిలినది, అశుద్ధమైనది, భగవంతునకు నివేదింపకుండా ఉండిన ఆహారం తమో గుణము గలవారికి ప్రియమైనది.

**ఓం అఫలాకాంక్షిభిర్యజ్ఞో**
**విధిదృష్టో య ఇజ్యతే ।**
**యష్టవ్యమేవేతి మన:**
**సమాధాయ స సాత్త్వికః ॥**

**11 (606)**

అర్జునా!:– ఫలాపేక్ష లేనిది, శాస్త్రోక్తమైనది చేసి తీరాలి. అనే కర్తవ్యాన్ని మనస్సులో నిశ్చయించుకొని ఆచరించేది సాత్విక యజ్ఞము.

**ఓం అభిసన్ధాయ తు ఫలం**
**దమ్భార్థమపి చైవ యత్ ।**
**ఇజ్యతే భరతశ్రేష్ఠ!**
**తం యజ్ఞం విద్ధి రాజసమ్ ॥**
**12 (607)**

భరత వంశ శ్రేష్టుడవైన ఓ అర్జునా!:– ఫలమును కోరి డంభము కొరకు చేయు యజ్ఞము రాజసమైనదని నీవు తెలుసుకొనుము.

**ఓం విధిహీనమసృష్టాన్నం**

**మన్త్రహీనమదక్షిణమ్ ।**
**శ్రద్ధావిరహితం యజ్ఞం**
**తామసం పరిచక్షతే ॥**

**13 (608)**

ఓ అర్జునా !:-విధి విధానము లేనిదియు, అన్నదానము లేనిదియు, మంత్రయుతము కానిదియు, దక్షిణ లేనిదియు, శ్రద్ధ లేనిదియు తామస యజ్ఞము.

**ఓం దేవద్విజగురుప్రాజ్ఞ**
**పూజనం శౌచమార్జవమ్ ।**
**బ్రహ్మచర్యమహింసా చ**
**శారీరం తప ఉచ్యతే ॥**

**14 (609)**





దేవతలను, బ్రహ్మనిష్టులను, గురువులను, జ్ఞానులను పూజించుట, బాహ్యాంభ్యంతర శుద్ధి కలిగి ఉండుట,ఋజుత్వముతో కూడి యుండుట ,మనోవాక్కాయములతో ఏక రీతిగా బ్రహ్మచర్యమును పాటించుట. ఏ ప్రాణిని  భాదింపకుండుట శారీరక తపస్సని చెప్పబడుతుంది.

**ఓం అనుద్వేగకరం వాక్యం**
**సత్యం ప్రియహితం చ యత్ ।**
**స్వాధ్యాయాభ్యసనం చైవ**
**వాఙ్మయం తప ఉచ్యతే ॥**

**15 (610)**

ఇతరుల మనస్సుకు బాధకలిగింపకుండా ఉండునదియు సత్యమైనది, ప్రియమైనది, మేలు చేయునదియు, స్వాధ్యా

యమును అభ్యసించుట(వేదము, ఉపనిషత్తులు, భగవద్గీత, భారత, భాగవత, రామాయణములు మొదలగు వానిని అధ్యయనము చేయుట. ప్రణవాది (ఓం )మంత్రములను జపించుట. ఇవన్నియు) వాచిక తపస్సు అని చెప్పబడుతుంది.

**ఓం మన: ప్రసాదస్సౌమ్యత్వం**
**మౌన మాత్మవినిగ్రహ: ।**
**భావసంశుద్ధిరిత్యేతత్**
**తపో మానసముచ్యతే ॥**

**16 (611)**

ఓ అర్జునా!:- ప్రసన్నమైన మనస్సు ముఖప్రసనత్వం శాంత స్వభావం, మౌనము, ఆత్మ నిగ్రహము, అంత:కరణ శుద్ధి ఇవన్నియు మానసిక తపస్సు అంటారు.

ఓం శ్రద్ధయా పరయా తప్తం
తపస్తత్త్రివిధం నరైః ।
అఫలాకాంక్షిభిర్యుక్తైః
సాత్త్వికం పరిచక్షతే ॥
**17 (612)**

ఓ అర్జునా!:– ఫలాపేక్ష లేనివారు యోగయుక్తులు, ఉత్తమమైన శ్రద్ధతో మూడు విధాలైన తపస్సును ఆచరిస్తారు. అవి సాత్విక తపస్సులు.

ఓం సత్కారమానపూజార్థం
తపో దంభేన చైవ యత్ ।
క్రియతే తదిహ ప్రోక్తం







**రాజసం చలమధ్రువమ్ ॥**

**18 (613)**

ఓ అర్జునా!:- సత్కారం కోసం సన్మానం కోసం గౌరవాల కోసం డంబాచారంతో చేసే తపస్సు రాజసతపస్సు. ఆతపస్సు చెంచలమైనది, అస్థిరమైనది.

**ఓం మూఢగ్రాహేణాత్మనో యత్**

**పీడయా క్రియతే తప: ।**

**పరస్యోత్సాదనార్థం వా**

**తత్తామసముదాహృతమ్ ॥**

**19 (614)**

ఓ అర్జునా!:- మూర్ఖపు పట్టుదలతో తన శరీరమును, ఇతరులను నాశనము చేయువలెనని ఉద్దేశ్యముతో కాని

చేయబడు తపస్సు తామసిక తపస్సు అని అంటారు.

**ఓం దాతవ్యమితి యద్దానం**
**దీయతే౽నుపకారిణే ।**
**దేశే కాలే చ పాత్రే చ**
**తద్దానం సాత్త్వికం స్మృతమ్ ॥**

**20 (615)**

దానము ఇవ్వవలసినదే అని నిశ్చయించుకొని ఫలాపేక్ష లేకుండా పుణ్యకాలమందు యోగ్యుడైన వాడికి మరియు ప్రత్యుపకారము చేయశక్తి లేని వారి కొరకును ఇవ్వబడు చున్నదో అట్టిది సాత్విక దానమని చెప్పబడుచున్నది.

**ఓం యత్తు ప్రత్యుపకారార్థం**
**ఫలముద్దిశ్య వా పునః ।**







దీయతే చ పరిక్లిష్టం
తద్దానం రాజసం స్మృతమ్ ॥
**21 (616)**

ప్రత్యుపకారము కొరకు గాని ఫలమును ఉద్దేశించి గాని, అతి కష్టముతో ఇవ్వబడు దానము రాజసదానమని చెప్పబడుచున్నది.

ఓం అదేశకాలే యద్దానం
అపాత్రేభ్యశ్చ దీయతే ।
అసత్కృతమవజ్ఞాతం
తత్తామసముదాహృతమ్ ॥
**22 (617)**

ఓ అర్జునా!:- అయోగ్యమైన దేశకాలములలో, అపాత్రులైన వారికి తిరస్కార భావంతో అవమానపూర్వకంగా చేసే దానము తామస దానము అని చెప్పబడును.

**ఓం ఓం తత్సదితి నిర్దేశో**
**బ్రాహ్మణస్త్రివిధః స్మృతః ।**
**బ్రాహ్మణాస్తేన వేదాశ్చ**
**యజ్ఞాశ్చ విహితాః పురా ॥**
**23 (618)**

ఓ అర్జునా!:- పరబ్రహ్మంనకు ఓం తత్ సత్ అనే ఈమూడును బ్రహ్మ నిర్దేశాలు. పూర్వము వీటితోనే బ్రహ్మ బ్రాహ్మణులను, వేదాలను, యజ్ఞాలను ,సృష్టించాడు.

**ఓం తస్మాదోమిత్యుదాహృత్య**







యజ్ఞదానతప:క్రియా: ।
ప్రవర్తన్తే విధానోక్తా:
సతతం బ్రహ్మవాదినామ్ ॥
**24 (619)**

ఓ అర్జునా!:– బ్రహ్మవేత్తలు శాస్త్రోక్తములైన యజ్ఞములను దానములను తపస్సులను ఓం అను ఉచ్ఛరిస్తూనే ఆచరిస్తారు.

ఓం తదిత్యనభిసంధాయ
ఫలం యజ్ఞతప:క్రియా: ।
దానక్రియాశ్చ వివిధా:
క్రియన్తే మోక్షకాంక్షిభి: ॥
**25 (620)**

ఓ అర్జునా!:– కోరికలకు దూరమైన ముముక్షువులు తత్ అనే పదాన్ని ఉచ్ఛరిస్తూ కర్మఫలాన్ని ఆశించకుండా వివిధ ములైన యజ్ఞములను, దానములను, తపస్సును, క్రియల ను చేస్తారు.

**ఓం సద్భావే సాధుభావే చ**
**సదిత్యేతత్ప్రయుజ్యతే ।**
**ప్రశస్తే కర్మణి తథా**
**సచ్ఛబ్దః పార్థ! యుజ్యతే ॥**

**26 (621)**

ఓ అర్జునా!:– సద్భావమందు సాధుభావము నందు సత్ అనే పదం ప్రయోగింపబడుతుంది. అలాగే ఉత్తమమైన కర్మలలో కూడా సత్ అనే ప్రయోగింపబడుతుంది.







ఓం యజ్ఞే తపసి దానే చ
స్థితిస్సదితి చోచ్యతే ।
కర్మచైవ తదర్థీయం
సదిత్యేవాభిధీయతే ॥ **27 (622)**

ఓ అర్జునా!:- యజ్ఞ, దాన, తపస్సులకు సంబంధించిన నిష్ఠ కూడా సత్ అని చెప్పబడుతుంది. బ్రహ్మ సంబంధమైన కర్మలు కూడా సత్ అనే చెప్పబడుతాయి.

ఓం అశ్రద్ధయా హుతం దత్తం
తపస్తప్తం కృతం చ యత్ ।
అసదిత్యుచ్యతే పార్థ!
న చ తత్ప్రేత్యనో ఇహ ॥
**28 (623)**

ఓ అర్జునా!:- అశ్రద్ధతో చేయబడిన హోమము గాని, దానముగాని, తపస్సు గాని, ఇతర కర్మలు గాని, అసత్ అని చెప్పబడును. ఇవి ఇహలోక ఫలమునుకాని , సుఖమును గాని పరలోక ఫలములు(సుఖములు కాని) కలుగజేయవు.

ఓం ఇతి శ్రీ భగవాన్ గీతాసు ఉపనిషత్సు బ్రహ్మ విద్యాయాం, యోగశాస్త్రే, శ్రీ కృషార్జున సంవాదే, శ్రద్ధాత్రయవిభాగయోగో నామ సప్తదశోధ్యాయః.



ఓం శ్రీకృష్ణ పరబ్రహ్మణే నమః



# శ్రీ భగవాన్ గీత

## పద్దెనిమిదవ అధ్యాయము

## మోక్షసన్న్యాస యోగము ..!

**అర్జున ఉవాచ।**

**ఓం సన్న్యాసస్య మహాబాహో!**
**తత్త్వమిచ్ఛామి వేదితుమ్ ।**
**త్యాగస్య చ హృషీకేశ!**
**పృథక్కేశినిషూదన! ॥ 1 (624)**

అర్జునుడు అడిగెను గొప్ప భుజములు కలవారును, ఇంద్రియములు యొక్క నియామకులును, కేశి అను రాక్షసుని

---

జనన మరణాలు లేకుండా చేయునది ఆత్మజ్ఞానం







సంహరించిన వారగు ఓ కృష్ణా, సన్యాసము యొక్కయు త్యాగం యొక్క యదార్థమును తెలుసుకొనగోరుచున్నాను. కావున ఆరెండింటిని వేర్వేరుగా నాకు తెలియజేయుము.

**ఓం కామ్యానాం కర్మణాం న్యాసం**
**సన్న్యాసం కవయో విదు: ।**
**సర్వకర్మఫలత్యాగం**
**ప్రాహుస్త్యాగం విచక్షణా: ॥**

**2 (625)**

శ్రీ భగవానుడు చెప్పెను. ఓ అర్జునా! కామ్య కర్మలను వదులుట సంన్యాసమని కొందరు పండితులు చెప్పెదురు. మరి కొందరు పండితులు సమస్త కర్మల యొక్క ఫలమును త్యజించుట త్యాగమని చెప్పుదురు.







**ఓం త్యాజ్యం దోషవదిత్యేకే**
**కర్మ ప్రాహు ర్మనీషిణ: ।**
**యజ్ఞదానతప: కర్మ**
**న త్యాజ్యమితి చాపరే ॥**

**3 (626)**

ఓ అర్జునా! కొందరు బుద్ధిమంతులు దోషము వలె కర్మను విడిచి పెట్టదగినదని చెప్పుదురు. మరికొందరు యజ్ఞం, దానము, తపస్సు మున్నగు కర్మలు విడిచి పెట్టకూడదు అని చెప్పుదురు.

**ఓం నిశ్చయం శృణు మే తత్ర**
**త్యాగే భరతసత్తమ! ।**
**త్యాగో హి పురుషవ్యాఘ్ర!**

త్రివిధస్సంప్రకీర్తిత: ॥ 4 (627)

భరతవంశ పురుష శ్రేష్టుడైన ఓ అర్జునా! కర్మ త్యాగ విషయమున నా యొక్క నిశ్చయము ఏమిటో చెప్పెదను విను, త్యాగము మూడు విధాలుగా చెప్పబడి ఉంది.

ఓం యజ్ఞ దాన తప: కర్మ
న త్యాజ్యం కార్యమేవ తత్ ।
యజ్ఞో దానం తపశ్చైవ
పావనాని మనీషిణామ్ ॥
5 (628)

యజ్ఞము, దానము, తపస్సు, అనే కర్మలు చేయదగినవే కాని విడువదగినవి కావు. యజ్ఞము ,దానము, తపస్సులు, బుద్ధి మంతుల్ని పవిత్రులుగా కలుగచేస్తాయి.







ఓం ఏతాన్యపి తు కర్మాణి
సఙ్గం త్యక్త్వా ఫలాని చ ।
కర్తవ్యానీతి మే పార్థ!
నిశ్చితం మతముత్తమమ్ ॥
6 (629)

ఓ అర్జునా! ఈ యజ్ఞ దాన తపస్సు అనే కర్మలను కూడా ఆసక్తిని ఫలమును విడిచి చేయువలెనని నా నిశ్చితమైన ఉత్తమ అభిప్రాయం.

ఓం నియతస్య తు సన్న్యాస:
కర్మణో నోపపద్యతే ।
మోహాత్తస్య పరిత్యాగ:
తామస: పరికీర్తిత: ॥ 7 (630)

ఓ అర్జునా! నిత్య కర్మమును విడిచిపెట్టడం మంచిది కాదు. అజ్ఞానముచే అట్టి కర్మను ఎవరైనా విడిచిపెడితే అది తామస త్యాగం అవుతుంది.

**ఓం దు:ఖమిత్యేవ యత్కర్మ**
**కాయక్లేశభయాత్త్యజేత్ ।**
**స కృత్వా రాజసం త్యాగం**
**నైవ త్యాగఫలం లభేత్ ॥**

**8 (631)**

ఓ అర్జునా! ఎవరు శరీరానికి కష్టమని, భయముచేత దుఃఖము కలుగుతుందని, కర్మను విడిచిపెడతారో అట్టి త్యాగం రాజస త్యాగం. అతడు త్యాగఫలమును పొందలేడు.

**ఓం కార్యమిత్యేవ యత్కర్మ**

**నియతం క్రియతేఽర్జున! ।**
**సఙ్గం త్యక్త్వా ఫలం చైవ**
**స త్యాగస్సాత్త్వికో మతః ॥**
**9 (632)**

ఓ అర్జునా! విహితకర్మ చేయదగినదేనని తెలుసుకొని అభిమానాన్ని, కర్మఫలమును విడిచిపెట్టి ఆచరిస్తే అది సాత్త్విక త్యాగము అని నా అభిప్రాయం.

**ఓం న ద్వేష్ట్యకుశలం కర్మ**
**కుశలే నానుషజ్జతే ।**
**త్యాగీ సత్త్వసమావిష్టో**
**మేధావీ ఛిన్నసంశయః ॥**
**10 (633)**







ఓ అర్జునా! సత్వ గుణము కలవాడు ప్రజ్ఞాశాలి. సంశయ రహితుడైన త్యాగశీలుడు. అశుభమును, కామ్యమును దుఃఖకర్మను ఎవ్వడూ ఎన్నడూ ద్వేషించడు. సత్ కర్మల యందు సుఖ కర్మల యందు ఆసక్తులు కారు.

**ఓం న హి దేహభృతా శక్యం**
**త్యక్తుం కర్మాణ్యశేషతః ।**
**యస్తు కర్మఫలత్యాగీ**
**స త్యాగీత్యభిధీయతే ॥**

**11 (634)**

ఓ అర్జునా! దేహమును ధరించిన వాడు కర్మలను పూర్తిగా విడుచుట సాధ్యం కాదు. ఎవరు కర్మఫలాన్ని విడిచిపెట్టుచున్నాడో అట్టి వాడు త్యాగి అని పిలువబడుచున్నాడు.

**ఓం అనిష్టమిష్టం మిశ్రం చ**
**త్రివిధం కర్మణః ఫలమ్ ।**
**భవత్యత్యాగినాం ప్రేత్య**
**న తు సన్న్యాసినాం క్వచిత్ ॥**

**12 (635)**

ఇష్టము, అయిష్టం, (అనిష్టము), మిశ్రమము, అనే మూడు విధములైన కర్మఫల త్యాగం చేయని వారలకు మరణానంతరం కలుగుతుంది. సన్న్యాసులకు ఎప్పుడూ కలుగనేరదు.

**ఓం పంచైతాని మహాబాహో!**
**కారణాని నిబోధ మే ।**
**సాంఖ్యే కృతాన్తే ప్రోక్తాని**







**సిద్ధయే సర్వకర్మణామ్ ।**

**13 (636)**

గొప్ప బాహువులు గల ఓ అర్జునా!సమస్త కర్మలు నెరవేరడానికి కర్మకాండ యొక్క చివరన తెలుపు సాంఖ్య శాస్త్రమునందు చెప్పబడిన ఈ ఐదు కారణములను నావలన తెలుసుకో.

**ఓం అధిష్ఠానం తథా కర్తా**
**కరణం చ పృథగ్విధమ్ ।**
**వివిధాశ్చ పృథక్చేష్టా**
**దైవం చైవాత్ర పఞ్చమమ్ ॥**

**14 (637)**

ఓ అర్జునా 1.శరీరం, 2.కర్త 3.వివిధములగు ఇంద్రియాలు, 4.పలు విధములైన వేర్వేరుగా ఉండు క్రియలు, 5.దైవము

కారణాలుగా ఉంటాయి.

ఓం శరీరవాఙ్మనోభిర్యత్
కర్మ ప్రారభతే నర: ।
న్యాయ్యం వా విపరీతం వా
పంచైతే తస్య హేతవ: ॥

**15 (638)**

ఓ అర్జునా! శరీరం, వాక్కు, మనస్సు అను వానిచేత న్యాయ మైనట్టివి, అన్యాయ మైనట్టివి , ఏ కర్మను ప్రారభించుచున్నాడో దానికి ఈ ఐదు కారణాలుగా ఉన్నాయి.

ఓం తత్రైవం సతి కర్తారం
ఆత్మానం కేవలం తు య: ।







**పశ్యత్యకృతబుద్ధిత్వాత్**
**న స పశ్యతి దుర్మతి: ॥**

**16 (639)**

కర్మ విషయము ఇలా ఉండగా బుద్ధి సంస్కరింపబడని బుద్ధి కలవారు అగుటచే నిరుపాధికుడగు ఆత్మను కర్తగా తలంచు చున్నాడో అట్టి అవివేకికి కర్మము యొక్క గాని, ఆత్మ యొక్క గాని వాస్తవ స్వరూపాన్ని చూడలేకపోతున్నారు.

**ఓం యస్య నాహంకృతో భావో**
**బుద్ధిర్యస్య న లిప్యతే ।**
**హత్వా పి స ఇమాన్ లోకాన్**
**న హన్తి న నిబధ్యతే ॥**

**17 (640)**







ఓ అర్జునా! నేను కర్తను అనే భావన లేని వారు. కర్మ ఫలము నకు అంటని బుద్ధికలవారు లోకంలో చంపినా చంపినవాడు కాడు. అతడు దేని చేతను బంధింపబడడు.

**ఓం జ్ఞానం జ్ఞేయం పరిజ్ఞాతా**
**త్రివిధా కర్మచోదనా ।**
**కరణం కర్మ కర్తేతి**
**త్రివిధః కర్మసంగ్రహః ॥**

**18 (641)**

ఓ అర్జునా! జ్ఞానం, జ్ఞేయము, జ్ఞాత, ఈ మూడు కర్మ ప్రవృత్తికి కారణములు. అలాగే కరణము, కర్త ,కర్మ, ఈ మూడు క్రియాసంబంధములు అయి ఉన్నవి.

**ఓం జ్ఞానం కర్మ చ కర్తా చ**







త్రిధైవ గుణభేదత: ।
ప్రోచ్యతే గుణసంఖ్యానే
యథావచ్ఛృణు తాన్యపి ॥
19 (642)

ఓ అర్జునా! గుణముల యొక్క జ్ఞానము, కర్మ, కర్త అనేవి గుణబేధాన్ని బట్టి మూడు విధాలని సాంఖ్య శాస్త్రము చెప్పబడినది. అది కూడా యధావిధముగా వినుము.

ఓం సర్వభూతేషు యేనైకం
భావమవ్యయమీక్షతే ।
అవిభక్తం విభ క్తేషు
తద్జ్ఞానం విద్ధి సాత్త్వికమ్ ॥
20 (643)







ఓ అర్జునా,!:- వేరు వేరుగా నున్న సర్వప్రాణులందు అఖండమై నాశ రహితమైన ఏకమైన ఆత్మభావమును జ్ఞానముతో ఎవ్వడు చూచుచున్నాడో అతని జ్ఞానము సాత్వికమని తెలుసుకో.

**ఓం పృథక్త్వేన తు యద్జ్ఞానం**
**నానాభావాన్ పృథగ్విధాన్ ।**
**వేత్తి సర్వేషు భూతేషు**
**తద్జ్ఞానం విద్ధి రాజసమ్ ॥**

**21 (644)**

ఓ అర్జునా !:-సర్వభూతముల యందు బేధ భావం చేత వేర్వేరుగా ఉన్న ఆత్మను బేధరూపంతో ఎవ్వడు తెలుసుకుంటున్నాడో అతని జ్ఞానం రాజసజ్ఞానమని తెలుసుకో.







**ఓం యత్తు కృత్స్నవదేకస్మిన్**
**కార్యే సక్త మహైతుకమ్ ।**
**అతత్త్వార్థవదల్పం చ**
**తత్తామసముదాహృతమ్ ॥**

**22 (645)**

ఓ అర్జునా! హేతువు లేనిది తత్వము కానిది అల్పమైనది సమస్తము ఒకే దాని యందు ఒదిగి ఉన్నట్లు భావించే జ్ఞానం తామసజ్ఞానం అని తెలుసుకో.

**ఓం నియతం సఙ్గరహితం**
**అరాగద్వేషత: కృతమ్ ।**
**అఫల ప్రేప్సునా కర్మ**





**యత్తత్సాత్త్వికముచ్యతే ॥**

**23 (646)**

ఫలాశక్తి లేకుండా, సంగత్యము లేకుండా, రాగద్వేషము లేకుండా, ఆచరింపబడే కర్మ సాత్విక కర్మ అని చెప్పబడినది.

**ఓం యత్తు కామేప్సునా కర్మ**
**సాహఙ్కారేణ వా పునః ।**
**క్రియతే బహులాయాసం**
**తద్రాజసముదాహృతమ్ ॥**

**24 (647)**

ఓ అర్జునా! ఫలాపేక్ష కలిగిన వానిచే గాని అహంకారంతో కూడిన వానిచే గాని అధికమైన ప్రయాసకరమగు కర్మను ఏది చేయబడుతున్నదో అది రాజసకర్మ యని చెప్పబడినది.





ఓం అనుబన్ధం క్షయం హింసాం
అనపేక్ష్య చ పౌరుషమ్ ।
మోహాదారభ్యతే కర్మ
యత్తత్తామస ముచ్యతే ॥

**25 (648)**

ఓ అర్జునా !తరువాత కలిగే పరిణామాన్ని ,నష్టాన్ని, హింసను, ముఖ్యంగా తన సామర్ధ్యమును చూచుకోకుండా ఏ కర్మ ప్రారంభించబడునో ఆకర్మ తామస కర్మ.

ఓం ముక్తసఙ్గో ఽనహంవాదీ
ధృత్యుత్సాహ సమన్వితః ।
సిద్ధ్యసిద్ధ్యోర్నిర్వికారః







**కర్తా సాత్త్విక ఉచ్యతే ॥**
**26 (649)**

ఓ అర్జునా! ఫలాసక్తి (సంగమము) లేనివాడు, నిరహంకారి, ధైర్యశాలి, ఉత్సాహవంతుడు కార్యము సిద్ధించిననూ, సిద్ధించికపోయిననూ, నిర్వికారంగా ఉండేవాడు సాత్విక కర్త అని చెప్పబడుతుంది.

**ఓం రాగీ కర్మఫలప్రేప్సుః**
**లుబ్ధో హంసాత్మకోఽశుచిః ।**
**హర్షశోకాన్వితః కర్తా**
**రాజసః పరికీర్తితః ॥ 27 (650)**

ఓ అర్జునా! రాగం కలవాడు, ఫలాపేక్ష కలవాడు, లోభి, హింసా ప్రవృత్తి కలవాడు, శుచిత్వము లేనివాడు, హర్షశోక

ములతో కూడిన వాడు, రాజస కర్త అని చెప్పబడుతున్నది.

**ఓం అయుక్తః ప్రాకృత స్తబ్ధః**
**శఠో నైష్కృతికోఽలసః ।**
**విషాదీ దీర్ఘసూత్రీ చ**
**కర్తా తామస ఉచ్యతే ॥**

**28 (651)**

ఓ అర్జునా!:-, యుక్తుడు కాని వాడు, పామరుడు, జడుడు, వంచకుడు, మోసగాడు, సోమరితనం కలవాడు, దుఃఖించే వాడు, కాలమును వృధా చేయువాడు, తామస కర్త అని చెప్పబడుతుంది.

**ఓం బుద్ధేర్భేదం ధృతేశ్చైవ**
**గుణతస్త్రివిధం శృణు ।**

**ప్రోచ్యమానమశేషేణ**
**పృథక్త్వేన ధనంజయ! ॥**

**29 (652)**

ఓ అర్జునా! బుద్ధి యొక్కయు, ధైర్యం యొక్కయు బేధము ను, గుణములను బట్టి మూడు విధములుగా వేర్వేరుగా సంపూర్ణంగా చెప్పబడుచున్న దానిని నీవు ఇప్పుడు వినుము.

**ఓం ప్రవృత్తిం చ నివృత్తిం చ**
**కార్యాకార్యే భయాభయే ।**
**బన్ధం మోక్షం చ యా వేత్తి**
**బుద్ధిస్సా పార్థ! సాత్త్వికీ ॥**

**30 (653)**







ఓ అర్జునా! ఏ బుద్ధి ధర్మమునందు ప్రవృత్తిని, అధర్మం నుండి నివృత్తిని చేయదగు దానిని చేయదగని దానిని భయమును, అభయమును, బంధమును, మోక్షమును తెలుసుకొనుచున్నదో అటువంటి బుద్ధి సాత్వికమైనది అగును.

**ఓం యయా ధర్మమధర్మం చ**
**కార్యం చాకార్యమేవ చ ॥**
**అయథావత్ప్రజానాతి**
**బుద్ధిస్సా పార్థ! రాజసీ ॥**

**31 (654)**

ఓ అర్జునా ! ఏ బుద్ధి చేత ధర్మమును, అధర్మమును, చేయదగిన దానిని, చేయరాని దానిని ఉన్నది ఉన్నట్లు కాక మరియొక (వేరేవిధముగా)విధముగా పొరపాటుగా తెలుసు







కొనుచున్నదో ఆబుద్ధి రాజస బుద్ధి యైనది

**ఓం అధర్మం ధర్మమితి యా**
**మన్యతే తమసా ఽఽవృతా ।**
**సర్వార్థాన్విపరీతాంశ్చ**
**బుద్ధిస్సా పార్థ! తామసీ॥**

**32 (655)**

ఓ అర్జునా !ఏ బుద్ధి అవివేకం చేత కప్పబడినదై అధర్మమును ధర్మమని అనునో సమస్త పదార్థములను విరుద్ధముగా తలంచునో అట్టి బుద్ధి తామస బుద్ధి యైనది.

**ఓం ధృత్యా యయా ధారయతే**
**మనః ప్రాణేన్ద్రియక్రియాః ।**







## యోగేనావ్యభిచారిణ్యా
## ధృతిస్సా పార్థ! సాత్త్వికీ ॥

**33 (656)**

ఓ అర్జునా ! చలింపని (విషయములయందు ప్రవర్తింపని) ధైర్యంతో కూడిన వాడై మనస్సు యొక్క, ప్రాణ ము యొక్క, ఇంద్రియముల యొక్క క్రియలను యోగసాధన చేత విషయ ముల నుండి త్రిప్పి ఆత్మ ధ్యానమున నిలువబెట్టుచున్నాడో అట్టి ధైర్యం సాత్వికమైనది.

## ఓం యయా తు ధర్మకామార్థాన్
## ధృత్యా ధారయతేఽర్జున!
## ప్రసంగేన ఫలాకాంక్షీ





**ధృతిస్సా పార్థ! రాజసీ ॥**

**34 (657)**

ఓ అర్జునా! ఏ ధైర్యం చేత మనుజుడు ఫలాపేక్ష కలవాడై ధర్మమును ,అర్థమును, కామమును, ఆసక్తితో అనుష్ఠించుచుండునో అటువంటి ధైర్యంరాజసమైనది.

**ఓం యయా స్వప్నం భయం శోకం**
**విషాదం మదమేవ చ ।**
**న విముఞ్చతి దుర్మేధా**
**ధృతిస్సా పార్థ! తామసీ ॥**

**35 (658)**

ఓ అర్జునా! ఏ బుద్ధిచేత దుర్బుద్ధియగు మనజుడు నిద్ర, భయము, దుఃఖము, సంతాపం, మదము విడువకుండా

ఉండునో అటువంటి ధైర్యం తామసమైనది.

**ఓం సుఖం త్విదానీం త్రివిధం**
**శృణు మే భరతర్షభ ।**
**అభ్యాసాద్రమతే యత్ర**
**దుఃఖాన్తం చ నిగచ్ఛతి ॥**

**36 (659)**

భరతవంశ శ్రేష్టుడవైన ఓ అర్జునా! అభ్యాసముచే మనుజుడు ఆనందమును పొందుచుండునో దుఃఖము శాంతిని కూడా పొందుచున్నదో అట్టి సుఖం మూడు విధాలుగా నాచే తెలుప బడును వినుము.

**ఓం యత్తదగ్రే విషమివ**
**పరిణామేఽమృతోపమమ్ ।**







**తత్సుఖం సాత్త్వికం ప్రోక్తం**
**ఆత్మబుద్ధిప్రసాదజమ్ ॥**

**37 (660)**

ఓ అర్జునా! ఏ సుఖము ప్రారంభంలో విషముగాను పర్యావసానమునందు అమృతముగాను ఉండునో తన బుద్ధియొక్క నిర్మలత్వముచే కలుగునట్టి ఆసుఖము సాత్వికమను చెప్పబడినది.

**ఓం విషయేన్ద్రియసంయోగాత్**
**యత్తదగ్రే ఽమృతోపమమ్ ।**
**పరిణామే విషమివ**
**తత్సుఖం రాజసం స్మృతమ్**

**38 (661)**







ఏ సుఖము విషయ ఇంద్రియ సంబంధం వలన మొదట అమృతము గాను పర్యావసానమునందు విషము వలె ఉండు చున్నదో అట్టి సుఖము రాజసమని చెప్పబడినది.

**ఓం యదగ్రేచానుబన్ధే చ**
**సుఖం మోహనమాత్మన: ।**
**నిద్రాలస్యప్రమాదోత్థం**
**తత్తామసముదాహృతమ్ ॥**

**39 (662)**

నిద్ర, సోమరితనం, ప్రమత్తత వాని వలన పుట్టినదై ఏ సుఖము ఆరంభమందు, అంతమందు తనకు మోహమును కలుగచేయుచున్నదో అది తామస సుఖమని చెప్పబడినది.





**ఓం న తదస్తి పృథివ్యాం వా**
**దివి దేవేషు వా పున: ।**
**సత్త్వం ప్రకృతిజైర్ముక్తం**
**యదేభిస్స్యాత్త్రిభిర్గుణై: ॥**

**40 (663)**

ప్రకృతి నుండి పుట్టినవగు ఈమూడు గుణములతో కూడి ఉండని వస్తువు ఈ భూలోకమున గాని, స్వర్గమందు గాని, దేవతలయందు గాని, ఎక్కడా లేదు.

**ఓం బ్రాహ్మణక్షత్రియవిశాం**
**శూద్రాణాం చ పరన్తప! ।**
**కర్మాణి ప్రవిభక్తాని**

## స్వభావ ప్రభవైర్గుణై: ॥

**41 (663)**

ఓ అర్జునా! బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య ,శూద్రులకు స్వభావము వలన పుట్టిన గుణములను బట్టి  కర్మలు వేర్వేరుగా విభజింప బడినది.

## ఓం శమోదమస్తపశ్శౌచం
## క్షాన్తిరార్జవ మేవ చ ।
## జ్ఞానం విజ్ఞానమాస్తిక్యం
## బ్రాహ్మం కర్మ స్వభావజమ్ ॥

**42 (664)**

ఓ అర్జునా! అంతరేంద్రియ నిగ్రహము. బాహేంద్రియ నిగ్రహము, తపస్సు, శుచిత్వము, ఋజుమార్గ వర్తనము,

శాస్త్రజ్ఞానము, అనుభవ జ్ఞానము, దైవమందు, గురువు నందు, శాస్త్రమందు నమ్మకం కలిగియుండుట స్వభావం వలన పుట్టిన బ్రాహ్మణ కర్మమైయున్నది.

**ఓం శౌర్యం తేజో ధృతిర్దాక్ష్యం**
**యుద్ధే చాప్యపలాయనమ్ ।**
**దాన మీశ్వర భావశ్చ**
**క్షాత్రం కర్మ స్వభావజమ్ ॥**

**43 (665)**

శూరత్వం, తేజస్సు, ధైర్యం, సామర్థ్యం యుద్ధమందు పారిపో కుండుట దానము ధర్మపూర్వకమైన ప్రజాపరి పాలనా శక్తి స్వభావము వలన పుట్టిన క్షత్రియ కర్మమై యున్నది.





**ఓం కృషి గోరక్ష వాణిజ్యం**
**వైశ్యం కర్మస్వభావజమ్ ।**
**పరిచర్యాత్మకం కర్మ**
**శూద్రస్యాపి స్వభావజమ్ ॥**

**44 (666)**

ఓ అర్జునా! వ్యవసాయం గోవులను రక్షించడం వ్యాపారం, వైశ్యునకు స్వభావ జనితములగు కర్మలై యున్నవి. అదే విధముగా సేవారూపమైన కర్మము శూద్రునకు స్వభావం చేత ఏర్పడిన కర్మలు.

**ఓం స్వే స్వే కర్మణ్యభిరత:**
**సంసిద్ధిం లభతే నర: ।**





**స్వకర్మనిరతస్సిద్ధిం**
**యథా విన్దతి తచ్ఛృణు ॥**
**45 (667)**

ఓ అర్జునా! స్వభావం చేత ప్రాప్తించిన కర్మలను ఆసక్తితో ఆచరించేవారు సిద్ధిని పొందుతారు. అది ఎలాగో చెబుతాను వినుము.

**ఓం యతః ప్రవృత్తిర్భూతానాం**
**యేన సర్వమిదం తతమ్ ।**
**స్వకర్మణా తమభ్యర్చ్య**
**సిద్ధిం విన్దతి మానవః ॥**
**46 (668)**







ఓ అర్జునా! ప్రాణులు పుట్టుటకు కారణమైన వారు ఈ సమస్త లోకములో వ్యాపించి ఉన్నారు. స్వభావముగా ప్రాప్తించిన కర్మతో అతడిని ఆరాధించేవాడు సిద్ధిని పొందుతున్నాడు.

**ఓం శ్రేయాన్ స్వధర్మో విగుణః**
**పరధర్మాత్స్వనుష్ఠితాత్ ।**
**స్వభావనియతం కర్మ**
**కుర్వన్నాప్నోతి కిల్బిషమ్ ॥**

**47 (669)**

ఓ అర్జునా! తన యొక్క ధర్మము గుణము లేనిదిగా కనబడినా చక్కగా ఆచరింపబడిన ఇతరుల ధర్మం కంటే శ్రేష్టమైనదే అగును. స్వభావంచే ఏర్పడిన కర్మమును చేయుచున్నప్పుడు







మనుజుడు పాపమును పొందడు.

**ఓం సహజం కర్మ కౌన్తేయ!**

**సదోషమపి న త్యజేత్ ।**

**సర్వారమ్భా హి దోషేణ**

**ధూమేనాగ్నిరివావృతాః ॥**

**48 (670)**

కుంతీ కుమార, ఓ అర్జునా! స్వభావసిద్ధమగు కర్మ దోష యుక్తమైనది అయినను దానిని వదలరాదు.పొగచేత అగ్ని కప్పబడినట్లు సర్వకర్మములు దోషము చేత కప్పబడియున్నవి.

**ఓం అసక్తబుద్ధి స్సర్వత్ర**

**జితాత్మా విగతస్పృహః ।**







**నైష్కర్మ్యసిద్ధిం పరమాం**
**సన్న్యాసేనాధిగచ్ఛతి ॥**
**49 (671)**

ఓ అర్జునా! సమస్త విషయములందు ఆసక్తి లేనివాడు బుద్ధి గలవాడును మనస్సును జయించిన వాడును, కోరికలు లేని వాడు సంగత్యాగంచే జ్ఞానమార్గం చేత సర్వోత్కృష్టమైన నిష్క్రియాత్మ స్థితిని పొందుతున్నారు.

**ఓం సిద్ధిం ప్రాప్తో యథా బ్రహ్మ**
**తథాఽఽప్నోతి నిబోధ మే ।**
**సమాసేనైవ కౌన్తేయ!**
**నిష్ఠా జ్ఞానస్య యా పరా ॥**
**50 (672)**







ఓ అర్జునా! కర్మసిద్ధిని పొందినవాడు పరమాత్మను ఏ విధంగా పొందగలడో ఆవిధానాన్ని మరి జ్ఞానం యొక్క శ్రేష్ఠమైన నిష్ఠ ఏది కలదో దానిని సంక్షిప్తముగా నావలన తెలుసుకొనుము.

**ఓం బుద్ధ్యా విశుద్ధయా యుక్తో**
**ధృత్యాఽఽత్మానం నియమ్య చ ।**
**శబ్దాదీన్ విషయాం స్త్యక్త్వా**
**రాగద్వేషౌ వ్యుదస్య చ ॥**

**51 (673)**

**ఓం వివిక్తసేవీ లఘ్వాశీ**
**యతవాక్కాయమానసః ।**

ధ్యానయోగపరో నిత్యం
వైరాగ్యం సముపాశ్రిత: ॥
52 (674)

ఓం అహఙ్కారం బలం దర్పం
కామం క్రోధం పరిగ్రహమ్ ।
విముచ్య నిర్మమశ్శాన్తో
బ్రహ్మభూయాయ కల్పతే ॥
53 (675)

ఓ అర్జునా! విశుద్ధమైన బుద్ధిని కలిగి ధైర్యంతో మనస్సును నిగ్రహించి శబ్దాది విషయాలను విడిచి రాగద్వేషాలను వదిలి ఏకాంత ప్రదేశంలో నివశిస్తూ మితాహారం చేస్తూ







వాక్కును మనస్సును దేహంను నియమించి సదా ధ్యాన యోగాపరుడై వైరాగ్యమును పొందిఅహంకారము, బలము, దర్పము, కామము, క్రోదము, పరిగ్రహమును విడిచి పెట్టి మమకారం లేకుండా శాంతుడైన వాడు బ్రహ్మత్వాన్ని పొందటానికి సమర్ధుడైన వాడు.

**ఓం బ్రహ్మభూత: ప్రసన్నాత్మా**
**న శోచతి న కాఙ్క్షతి ।**
**సమ: సర్వేషు భూతేషు**
**మద్భక్తిం లభతే పరామ్ ॥**

**54 (676)**

బ్రహ్మను పొందిన వాడు నిర్మలమైన మనస్సు కలవాడు దేనిని గూర్చి దుఃఖింపడు, దేనిని కోరడు. సర్వప్రాణుల

యందు సమ బుద్ధి కలిగి నాయందలి ఉత్తమమైన భగవత్ భక్తిని పొందుచున్నారు.

**ఓం భక్త్యా మామభిజానాతి**
**యావాన్యశ్చాస్మి తత్త్వత: ।**
**తతో మాం తత్త్వతో జ్ఞాత్వా**
**విశతే తదనన్తరమ్ ॥ 55 (677)**

భక్తి చేత నేను ఎంతటి గొప్పవాడనో, ఎలాంటి వాడనో, యదార్థముగా తెలుసుకొనుచున్నారు. ఈ ప్రకారముగా నన్ను గూర్చి వాస్తవముగా తెలుసుకొని దాని తరువాత (అనంతరము) నాలో ప్రవేశించుచున్నాడు.

**ఓం సర్వకర్మాణ్యపి సదా**
**కుర్వాణో మద్వ్యపాశ్రయ: ।**

**మత్ప్రసాదాదవాప్నోతి**

**శాశ్వతం పదమవ్యయమ్ ॥**

**56 (678)**

సర్వ కర్మలను ఎల్లప్పుడు చేయుచున్నవాడై కేవలం నన్నే శరణుపొందిన వాడు, ఆశ్రయించినవాడు, నా అనుగ్రహం వలన శాశ్వతమైన నశించని మోక్షపదమును పొందుచున్నాడు.

**ఓం చేతసా సర్వకర్మాణి**

**మయి సన్న్యస్య మత్పరః ।**

**బుద్ధియోగముపాశ్రిత్య**

**మచ్చిత్తస్సతతం భవ ॥**

**57 (679)**







ఓ అర్జునా! బుద్ధితో సర్వకర్మలను నాయందు సమర్పించు. నన్నే ఉత్తమ గతిగా భావించు. బుద్ధియోగాన్ని ఆశ్రయించి ఎల్లప్పుడు నాయందే మనస్సును నిలుపుము.

**ఓం మచ్చిత్తస్సర్వదుర్గాణి**
**మత్ప్రసాదాత్తరిష్యసి ।**
**అథ చేత్త్వమహంకారాన్**
**న శ్రోష్యసి వినజ్క్ష్యసి ॥**

**58 (680)**

ఓ అర్జునా! నాయందు చిత్తమును చేర్చిన వాడివైతే నా అనుగ్రహము వలన సమస్త సంసారిక దుఃఖములను దాటి పోతావు. అలాకాక ఒకవేళ అహంకారంతో నా ఈ మాటలను వినకుండా ఉంటే చెడిపోతావు.

**ఓం యద్యహఙ్కారమాశ్రిత్య**
**న యోత్స్య ఇతి మన్యసే ।**
**మిథ్యైష వ్యవసాయస్తే**
**ప్రకృతిస్త్వాం నియోక్ష్యతి ॥**

**59 (681)**

ఓ అర్జునా! అహంకారాన్ని ఆశ్రయించి నేనుయుద్ధము చేయను అని నీవు అనుకున్నా నీ ప్రయత్నం జరుగదు. ఎందుకనగా నీ స్వభావమే నీచేత ఆపని చేయిస్తుంది.

**ఓం స్వభావజేన కౌన్తేయ!**
**నిబద్ధస్స్వేన కర్మణా ।**
**కర్తుం నేచ్ఛసి యన్మోహాత్**

## కరిష్యస్యవశోఽపి తత్ ॥

**60 (682)**

ఓ అర్జునా! అజ్ఞానం చేత ఏ పనిని చేయడానికి నువ్వు ఇష్ట పడడం లేదో నీ స్వభావనకు సంబంధించిన కర్మను నీకు తెలియకుండానే నీ స్వభావం నీచేత కర్మను చేయిస్తుంది.

**ఓం ఈశ్వరస్సర్వభూతానాం**
**హృద్దేశేఽర్జున! తిష్ఠతి ।**
**భ్రామయన్సర్వభూతాని**
**యన్త్రారూఢాని మాయయా ॥**

**61 (683)**

ఓ అర్జునా! పరమేశ్వరుడు సర్వజీవుల హృదయాలలో తిష్ట వేసి ఉన్నాడు. యంత్రము నెక్కిన వాడు త్రిప్పునట్లు జీవులం

దరిని తన మాయా శక్తిచేత త్రిప్పుచున్నాడు. ఓ అర్జునా సర్వ విధముల ఆ ఈశ్వరుడనే శరణు పొందుము. అతని అనుగ్రహం చేత ఉత్తతమైన శాంతిని శాశ్వతమైన మోక్ష పదవిని పొందగలము.

**ఓం తమేవ శరణం గచ్ఛ**
**సర్వభావేన భారత! ।**
**తత్ప్రసాదాత్పరాం శాన్తిం**
**స్థానం ప్రాప్స్యసి శాశ్వతమ్ ॥**
**62 (684)**

ఓ భరత వంశీయుడా ! అతనినే (భగవానుని) సంపూర్ణముగా శరణువేడుము. అతని కృపచే పరమశాంతిని, దివ్యము శాశ్వతమునైన స్థానమును నీవు పొందగలవు







ఓం ఇతి తే జ్ఞానమాఖ్యాతం
గుహ్యాద్గుహ్యతరం మయా ।
విమృశ్యైతదశేషేణ
యథేచ్ఛసి తథా కురు ॥
63 (685)

రహస్యములన్నింటికంటే పరమరహస్యమైనట్టి జ్ఞానమును నేను నీకు చెప్పితిని. దీనిని అంతనూ బాగావిచారణ చేసి తరువాత ఏది నీకు ఇష్టమో అది చేయుము

ఓం సర్వగుహ్యతమం భూయః
శృణు మే పరమం వచః ।
ఇష్టోఽసి మే దృఢమితి







**తతో వక్ష్యామి తే హితమ్ ॥**

**64 (686)**

ఓ అర్జునా! రహస్యములన్నిం టిలో కెల్లా పరమరహస్యమై నది శ్రేష్టమైనది. అయిన నా వాక్యములను మరల వినుము ఎందు కంటే నీవు నాకు మిక్కిలి ఇష్టమైన వాడవు. ఈ కార ణముచే నీయొక్క హితమును కోరి మరల చెప్పుచున్నాను.

**ఓం మన్మనా భవ మద్భక్తో**
**మద్యాజీ మాం నమస్కురు ।**
**మామేవైష్యసి సత్యం తే**
**ప్రతిజానే ప్రియో ఽసి మే ॥**

**65 (687)**

ఓ అర్జునా! నీ మనస్సును నా యందు ఉంచు ,నా భక్తుడివి

కా, నన్ను ఆరాధించుము. నాకే నమస్కరించుము, నీవు నన్నే పొందుతావు. నీవు నాకు ప్రియమైన వాడివి. అందు చేత ప్రతిజ్ఞ చేసి (సత్యం) చెబుతున్నాను.

**ఓం సర్వధర్మాన్ పరిత్యజ్య**
**మామేకం శరణం వ్రజ ।**
**అహం త్వా సర్వపాపేభ్యో**
**మోక్ష యిష్యామి మాశుచ: ॥**
**66 (688)**

ఓ అర్జునా! సర్వధర్మములను విడిచిపెట్టు నన్నొక్కడినే శరణు పొందుము. సమస్త పాపముల నుండి నిన్ను నేను విముక్తిడిని చేస్తాను.







ఓం ఇదం తే నాతపస్కాయ
నాభక్తాయ కదాచన ।
న చాశుశ్రూషవే వాచ్యం
న చ మాం యోఽభ్యసూయతి ॥

**67 (689)**

ఓ అర్జునా! నేను బోధించిన ఈగీతా జ్ఞానాన్ని తపస్సు లేని వారికి చెప్పకూడదు. భక్తుడు కాని వానికి బోధించకూడదు. శుశ్రూష చేయని వానికి వినిపించకూడదు. నన్ను ద్వేషించే వాడికి ఎప్పుడును చెప్పకూడదు.

ఓం య ఇమం పరమం గుహ్యం
మద్భక్తేష్వభిధాస్యతి ।





**భక్తిం మయి పరాం కృత్వా**
**మామేవైష్యత్యసంశయ: ॥**

**68 (690)**

ఓ అర్జునా! పరమరహస్యము అయిన జ్ఞానమును ఎవడు నాభక్తులకు చెబుతాడో వాడు గొప్ప భక్తి చేసి నన్ను పొందుతాడు. ఈ విషయములో సందేహం వద్దు.

**ఓం న చ తస్మాన్మనుష్యేషు**
**కశ్చిన్మే ప్రియకృత్తమ: ।**
**భవితా న చ మే తస్మాత్**
**అన్య: ప్రియతరో భువి ॥**

**69 (691)**

ఓ అర్జునా! మనుజులలో అట్టి వాని కంటే నాకు మిక్కిలి ప్రియమును కలిగించే వాడు ఎవడును లేడు. మరియు అతని కంటే నాకు మిగుల ఇష్టమైన వాడు ఈ భూలోకమున మరొకడు ఉండబోడు.

**ఓం అధ్యేష్యతే చ య ఇమం**
**ధర్మ్యం సంవాదమావయోః ।**
**జ్ఞానయజ్ఞేన తేనాహం**
**ఇష్టస్స్యామితి మే మతిః ॥**
**70 (692)**

ఓ అర్జునా! ధర్మయుక్తమైన మన ఇరువురి ఈసంవాదనమును ఎవ్వడు చదువుతాడో వాడు జ్ఞానయజ్ఞంతో నన్ను పూజించినవాడు అవుతాడు. ఇది నా నిశ్చితమైన అభిప్రాయము.







**ఓం శ్రద్ధావాననసూయశ్చ**
**శృణుయాదపి యో నరః ।**
**సోఽపి ముక్తశ్శుభాన్లోకాన్**
**ప్రాప్నుయాత్పుణ్యకర్మణామ్ ॥**

**71 (693)**

ఓ అర్జునా! ఏ మనజుడు శ్రద్ధతో కూడిన వాడు అసూయ లేనివాడు ఈ గీతా శాస్త్రమును వినునో అట్టి వాడు పాపము నుండి విముక్తుడై పుణ్యకార్యములను చేసిన వారి యొక్క పుణ్యలోకములను పొందును.

**ఓం కచ్చిదేతచ్ఛ్రుతం పార్థ!**
**త్వయైకాగ్రేణ చేతసా ।**







## కచ్చిదజ్ఞానసమ్మోహః
## ప్రణష్టస్తే ధనంజయ! ॥

**72 (694)**

ఓ పార్థ! నా ఈ భోదను(గీతాశాస్త్రమును) ఏకాగ్ర మనస్సు
తో వింటివా? అజ్ఞాన జనితమైన నీ యొక్క భ్రమ(బోధచే)
సంపూర్ణంగా నశించినదా?

## అర్జున ఉవాచ:-
## ఓం నష్టో మోహః స్మృతిర్లబ్ధా
## త్వత్ప్రసాదాన్మయా ఽచ్యుత! ।
## స్థితోఽస్మి గతసందేహః
## కరిష్యే వచనం తవ ॥

**73 (695)**

అర్జునుడు చెప్పెను ఓ కృష్ణా! మీయొక్క అనుగ్రహము (మూలాన)చేత  నా అజ్ఞానం నశించినది. జ్ఞానం(ఆత్మ విషయ స్మృతి) కలిగినది. సంశయములు పోయినవి. ఇక నీ ఆజ్ఞను నెరవేర్చెదను.

**సంజయ ఉవాచ:-**

**ఓం ఇత్యహం వాసుదేవస్య**
**పార్థస్య చ మహాత్మన: ।**
**సంవాదమిమమశ్రౌషం**
**అద్భుతం రోమహర్షణమ్ ॥**

**74 (696)**

సంజయుడు చెప్పెను!. ఓ ధృతరాష్ట్ర మహారాజా ఈ ప్రకార ముగా శ్రీ వాసు (శ్రీ కృష్ణుడికి)దేవునికి మహాత్ముడైన అర్జ

నుడికి మధ్య జరిగిన సంవాదమును ఆలకించాను. ఎంత అద్భుతమో మేను (శరీరము) పులకరిస్తుంది. ఈ సంభాష ణమును వింటిని.

**ఓం వ్యాసప్రసాదాచ్ఛ్రుతవాన్**
**ఏతద్గుహ్యతమం పరమ్ ।**
**యోగం యోగేశ్వరాత్కృష్ణాత్**
**సాక్షాత్కథయతస్స్వయమ్ ॥**

**75 (697)**

శ్రీ వేదవ్యాస మహర్షి యొక్క అనుగ్రహము వలన నేను అతి రహస్యమైనదియు, శ్రేష్టమయినదియు ఈ యోగ శాస్త్రము ను స్వయముగా అర్జునకు చెప్పుచున్న యోగీశ్వరుడగు శ్రీకృష్ణుని వలన ప్రత్యక్షముగా వినగలిగాను.





**ఓం రాజన్! సంస్మృత్య సంస్మృత్య**
**సంవాదమిమమద్భుతమ్ ।**
**కేశవార్జునయో: పుణ్యం**
**హృష్యామి చ ముహుర్ముహు: ॥**
**76 (698)**

ఓ ధృతరాష్ట్ర మహారాజా! ఆశ్చర్యకరమైనది, పావనమైన దగు కృష్ణార్జు నులయొక్క మధ్య నడిచిన ఈసంభాషణము ను తలచి మాటి మాటికి(మళ్ళీ మళ్ళీ) ఆనందమును పొం దు చున్నాను.

**ఓం తచ్చ సంస్మృత్య సంస్మృత్య**
**రూపమత్యద్భుతం హరే: ।**







**విస్మయో మే మహాన్ రాజన్!**
**హృష్యామి చ పున: పున: ॥**
**77 (699)**

ఓ ధృతరాష్ట్ర మహారాజా! శ్రీహరి ప్రదర్శించిన మహా అద్భుతమైన విశ్వరూపమును స్మరించేకొద్ది నాకు మహదాశ్చర్యం కలుగుచున్నది. మరియు మాటిమాటికి సంతోషమును పొందుచున్నాను.

**ఓం యత్ర యోగేశ్వర: కృష్ణో**
**యత్ర పార్థో ధనుర్ధర: ।**
**తత్ర శ్రీ ర్విజయో భూతి:**
**ధృవా నీతిర్మతిర్మమ ॥**
**78 (700)**

ఓ రాజా ! ఎచ్చట యోగీశ్వరుడైన శ్రీకృష్ణుడును ఎచ్చట ధనుర్ధాదియగు అర్జునుడు ఉంటారో అచ్చట సంపద, విజయము, ఐశ్వర్యము, దృఢమగు నీతి, ఉండునని నా అభిప్రాయము.

ఇతి శ్రీమహాభారతే శతసాహస్రికాయాం సంహితాయాం వైయాసిక్యాం శ్రీమద్భీష్మపర్వణి శ్రీ భగవాన్ గీతాసు ఉపనిషత్సు, బ్రహ్మవిద్యాయాం, యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే మోక్షసం న్న్యాస యోగోనామ అష్టాదశోధ్యాయః శ్రీకృష్ణార్పణమస్తు.

ఓం తత్ సత్ ఓమ్.